జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 15 సంచిక 319 విశాఖపట్నం | సోమవారం 17 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00


# సాకారం కాని దశాబ్దాల కల..

## ఉప్పు నీటి నుంచి కొల్లేరు పరిరక్షణ



కృష్ణా , ప్రజాపాలన ప్రతినిధి: కొల్లేరును మంచినీటి సరస్సుగా తీర్చిదిద్దేందుకు సముద్ర ముఖద్వారం వద్ద రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనలు నిధులు సమస్యతో కార్యరూపం దాల్చడం లేదు. గత దశాబ్దకాలంగా కొల్లేరులో రెగ్యులేటర్లు, గరిశపూడి వద్ద అండర్ టర్నల్ నిర్మాణం చేయాలనే డిమాండ్ అలానే ఉంది. ఈ కల సాకారమైతే కొల్లేరు పరిధిలోని ఐదు నియోజకవర్గాలలో సాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ రెగ్యులేటర్ల నిర్మాణానికి రూ. 345.75 కోట్లతో అధికారుల అంచనాలు సిద్ధం చేశారు. ఆ మేంకు నిధులు కోసం ప్రభుత్వానికి పంపారు. కృష్ణా జిల్లా, ఏలూరు, పశ్చిమగోదావరిల్లోని పలు మండలాలకు ప్రయోజన కరంగా ఉండేలా ఉప్పుటేరు పరిధి లో రెగ్యులేటర్లు ఏర్పాటు చేయాలనే దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో వినవస్తోంది. కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలోని పలు ప్రధాన డ్రెయిన్లు కొల్లేరులో కలు స్తాయి. సరస్సు 12వ కాంటూరు వరకు విస్తరించి ఉన్న సమయంలో సుమారు 45 టీఎంసీల సామర్థంతో నిండుకుండను తలపించేది. ఆక్వా సాగు అభివృద్ధితో 5వ కాంటూరుకు కుచించుకు పోయింది. దీంతో సహజత్వం నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయింది. తీరప్రాంతం పొడవున ఉన్న మండలాలను ఉప్పుటేరు గత కొన్ని సంవత్సరాలుగా కబళిస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో ప్రారంభమయ్యే ఉప్పుటేరు 65 కిలోమీటర్ల మేర ప్రవహించి కృష్ణా జిల్లా పడతడిక వద్ద సముద్రంలో కలుస్తుంది. గత పది సంవత్సరాలుగా సాగునీరు పూర్తిస్థాయిలో రాకపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోనే కాకుండా వారికి అనుసంధానంగా ఉన్న మండలాలను ఉప్పు నీరు ముంచేస్తోంది. ప్రధానంగా ఏలూరుజిల్లా లోని కైకలూరు, ఉంగుటూరు నియోజకవర్గాలు, కృష్ణాజిల్లాలోని పెడన నియోజకవర్గం పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, ఉండి నియోజకవర్గాలలోని మండలాల్లో ఉప్పు నీటి ప్రభావం అధికంగా కనిపిస్తుంది. ముంపు నీటిని ఒడిసిపట్టేందుకు ఉపయోగపడే వాటి నిర్మాణం చేయాలనే డిమాండ్ దశాబ్దాలుగా ఉంది. ఈ విషయమై ప్రభుత్వాలు కూడా ప్రకటనలు గుప్పిస్తూనే ఉన్నాయి. అవి చివరకు ప్రచార ఆర్భాటాలుగానే మిగులు తున్నాయి. సాధ్యాసాధ్యాలపై ఏర్పాటు చేసిన కమిటీలు ఇచ్చే నివేదికలు ఎప్పటికప్పుడు బుట్టదాఖలవుతున్నాయి. (మిగతా 2లో..)

## వాలంటీర్లపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి..


### ఏమరపాటు వద్దు.. వైసీపీ శ్రేణులతో సజ్జల



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో వాలంటీర్లపై జరుగుతున్నదుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని వైసీపీ శ్రేణులకు పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. ఆదివారం వైసీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ కో ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్టీ పరిశీలకులతో సజ్జల టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న 9 నెలల పాటు పార్టీ శ్రేణులందరూ క్రియాశీలకంగా పనిచేయాలని, ఏ మాత్రం ఏమరపాటు ప్రదర్శించవద్దని సూచించారు. '9 నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. పార్టీకి ప్రతి రోజూ కీలకమే. ఏమాత్రం ఏమరపాటు పనికిరాదు. అందరూ క్రియాశీలకంగా వ్యవహరించాలి. వైసీపీ 175కి 175 స్థానాలు గెలుచుకునే వాతావరణం ఉంది ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి. వాలంటీర్లపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేస్తోన్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి' అని సజ్జల పార్టీ శ్రేణులకు సూచించారు. ఇక అసైన్డ్ భూములు, చుక్కల భూముల విషయంలో ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాలను సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సజ్జల సూచించారు. వాలంటీర్లపై బురద చల్లాలని, టెర్రరైజ్ చేయాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ విద్వేషపూరిత ప్రచారాన్ని పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలి. ఇందుకోసం ఎమ్మెల్యేలు, పార్టీ పరిశీలకులు, కో-ఆర్డినేటర్లు క్రియాశీలకంగా వ్యవహరించాలి' అని సజ్జల పేర్కొన్నారు.

## మిషన్ సజావుగా సాగుతోంది..


### చంద్రయాన్-3పై ఇస్రో తొలి అప్‌డేట్




సూళ్లూరుపేట :ప్రజాపాలన ప్రతినిధి: చంద్రయాన్-3కు సంబంధించి ఇస్రో తాజాగా ఓ అప్‌డేట్ విడుదల చేసింది. శనివారం చంద్రయాన్-3 కక్ష్యను మార్చామని వెల్లడించింది. ప్రస్తుతం ఈ మిషన్ సజావుగా తనకు నిర్దేశించిన మార్గంలో పయనిస్తోందని వెల్లడించింది. చంద్రుడి రహస్యాలు బయటపెట్టేందుకు ఇస్రో చేపట్టిన మూడో మిషన్ చంద్రయాన్-3. జూలై 14న శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుంచి దీన్ని దిగ్విజయంగా ప్రయోగించారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధన చేపట్టడం ఈ మిషన్ ప్రధాన ఉద్దేశం. ఈ క్రమంలో చంద్రయాన్-3లోని లాండర్ విజయవంతంగా చంద్రుడిపై దింపాలని శాస్త్రవేత్తలు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ల్యాండర్ సాయంతో చంద్రుడి దక్షిణ ధ్రువపు రహస్యాలను వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నారు. చంద్రయాన్-3 ప్రస్తుతం 41762 కీమీలి173 కీమీల కక్ష్యలో పరిభ్రమిస్తోంది. క్రమక్రమంగా కక్ష్యను పెంచి అంతిమంగా చంద్రుడివైపునకు దీన్ని మళ్లించాలనేది ఇస్రో ప్లాన్.

## మహిళల షాట్‌పుట్‌లో అభా ఖత్వాకు రజితం

### మళ్లీ పతకాలు సాధించిన జ్యోతి, పారుల్



బ్యాంకాక్: ప్రజాపాలన ప్రతినిధి: ఆసియా అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ల హవా కొనసాగుతోంది. ఆదివారం జరిగిన మహిళల షాట్‌పుట్‌లో అభా ఖత్వా జాతీయ రికార్డును సమం చేసి రజిత పతకం కైవసం చేసుకోగా.. 200మీ. పరుగులో జ్యోతి యర్రాజి, 5వేల మీటర్ల లాంగ్ డిస్టెన్స్ రన్నింగ్‌లో పారుల్ చౌదరి రజిత మరో పతకాలను సాధించారు. ఇంతకుముందు జ్యోతి యర్రాజి 200మీ. పరుగులో రజితం, 3వేల మీటర్ల పరుగులో చౌదరి స్వర్ణ పతకాలు గెలిచిన సంగతి తెలిసిందే. ఆదివారం జరిగిన మహిళల షాట్‌పుట్‌లో అభా ఖత్వా గుండును 18.06మీ. విసిరి జాతీయ రికార్డును సమం చేసింది. 28ఏళ్ల ఖత్వా తొలి ప్రయత్నంలో 17.13మీ. రెండో ప్రయత్నంలో 17.10మీ., మూడో, చివరి ప్రయత్నంలో ఏకంగా 18.06మీ. గుండును విసిరి రజిత పతకం ఖాయం చేసుకుంది. గతంలో షాట్‌పుట్ రికార్డు నెలకొల్పిన మన్‌ప్రీత్ కౌర్ 17.00మీ. కాంస్యపతకంతో సరిపుచ్చుకుంది. చైనాకు చెందిన జియాహుయాన్(18.88మీ.) స్వర్ణ పతకం కైవసం చేసుకోంది.

## నరసరావుపేటలో తీవ్ర ఉద్రిక్తత



ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ నేత ఇంటిపై దాడితో నరసరావుపేటలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు ఇంటిపై కొందరు దాడి చేశారు. దీంతో నరసరావుపేటలో హైటెన్షన్ నెలకొంది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో తెలుగు దేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు ఇంటిపై కొందరు దాడి చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆదివారం సాయంత్రం ఈ సంఘటన చోటుచేసుకోగా.. నరసరావుపేటలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. శనివారం మీడియా సమావేశంలో చల్లా సుబ్బారావు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిపై పలు అవినీతి ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో వైసీపీ శ్రేణులు సుబ్బారావు ఇంటిపై దాడికి దిగినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో చల్లా సుబ్బారావు ఇంటి కిటికీలు, ఇంట్లోని ఫర్నిచర్ ధ్వంసమయ్యాయి.

## ఆర్థిక సంబంధాలు మెరుగుపడేలా భారత్-ఇండోనేషియా అడుగులు..




ఢిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి: భారత్-ఇండోనేషియా మధ్య ఆర్థికపరమైన సంబంధాలపై ఇరుదేశాల ఆర్థిక మంత్రులు దృష్టిసారించారు. ఈ మేరకు 'ఇండియా - ఇండోనేషియా ఎకనామిక్ అండ్ ఫైనాన్షియల్ డైలాగ్'ని ప్రారంభించారు. ఇరు దేశాల మధ్య సత్సంబంధాలను బలపరిచేందుకు భారత ఫైనాన్షియల్ మినిస్టర్ నిర్మలా సీతారామన్, ఇండోనేషియా ఆర్థిక మంత్రి శ్రీ ముల్యాణి ఇంద్రావతి తీసుకున్న ఈ ఆడుగులకు ఆదివారం జరిగిన జీ20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల 3వ సమ్మేవేశం వేదికగా మారింది. ఈ ప్రయత్నం భారత్, ఆగ్నేయాసియా మధ్య సహకారాలను సులభతరం చేయడంతో పాటు ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి దోహదం చేస్తుంది. ఇక ఈ సమావేశం నిర్మలా సీతారామన్, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా సీతారామన్ మాట్లాడుతూ.. "1991 నాటి 'లుక్ ఈస్ట్ పాలసీ', దాని తర్వాత వచ్చిన 'యాక్ట్ ఈస్ట్ పాలసీ' కారణంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మెరుగైన వృద్ధిని సాధించాం. ప్రధానంగా వ్యాపార, సాంస్కృతిక రంగాల్లో ఈ సంబంధాలు మెరుగుపడ్డాయి" అని అన్నారు.


జై భీమ్

మీరెంతో మీకంత - మేమెంతో మాకంత

రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు

అందువల్ల

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే... అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న 1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు

మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?

శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే | జై భీమ్ | జై బహుజన్ | జై భారత్

# "ఎర్ర" వ్యూహం పై కుదరని ఏకాభిప్రాయం..

## నివేదిక కోసం మూడు నెలల గడువు



తిరుపతి, : దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పట్టుబడిన ఎర్ర చందనం దుంగల వేలం ద్వారా మరింత ఆదాయం పెంచుకోవాలనుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆలోచనకు బ్రేక్ పడింది. తిరుపతి వేదికగా రెండురోజుల క్రితం ఎర్ర చందనం విక్రయాలపై జరిగిన జాతీయ స్థాయి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఆలోచన అమలుకు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఇతర రాష్ట్రాల మద్దతుతో తమ ఆలోచన విషయంలో నిపుణులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడంలో మాత్రం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సఫలమైంది. ఈ పరిస్థితుల్లో ఆ కమిటీ మూడు నెలలపాటు అధ్యయనం చేసి సమర్పించే నివేదిక కీలకం కానున్నది. అంతర్జాతీయ మార్కెట్ లో సిరులు కురిపించే ఎర్రచందనం దేశం మొత్తం మీద అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాయలసీమ, నెల్లూరు ప్రాంతాలకు విస్తరించి ఉన్న శేషాచల అటవీ ప్రాంతంలోనే లభించే విషయం అందరికీ తెలిసిందే. ఆ ఎర్ర చందనాన్ని దుంగల రూపంలో జపాన్, చైనా, మలేసియా వంటి దేశాలకు అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకోడానికి తిరుపతి కేంద్రంగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కూడా పనిచేస్తున్న విషయం కూడా అందరికీ తెలిసిందే. కాగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత దశాబ్దానికి పైగా పట్టుబడిన ఎర్ర చందనం దుంగలను వేలం వేసి ఆదాయం పెంచుకునే ప్రయత్నాల్ని ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వ అనుమతితో గత పదేళ్లలో రెండుసార్లు వేలం వేయగా ఒకసారి రూ. 505 కోట్లు, రెండవ సారి రూ. 1,660 కోట్ల చొప్పున ఆదాయం లభించింది. తాజాగా గత ఏడాది డిసెంబర్ లో మరోసారి వేలం వేయుడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి లభించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన దాడుల్లో పట్టుబడిన 5వేల టన్నుల దుంగలు తిరుపతిలోని గోడౌన్ లో ఉన్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్రం నుంచి విదేశాలకు అక్రమంగా తరలించిండానికి యత్నించి వివిధ రాష్ట్రాల అటవీ, పోలీసు, కేంద్ర రెవెన్యూ ఇంటెలిజెన్స్ విభాగం దాడుల్లో పట్టుబడి, ఆయా ప్రాంతాల్లో దాదాపు 8వేల టన్నులు ఆయా రాష్ట్రాల అధీనంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన ఎర్రచందనం దుంగలన్నీ రాష్ట్రానికి చెందినవే కనుక ఆ దుంగలను కూడా రాష్ట్రానికి తీసుకువచ్చి వేలం వేసే అధికారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ లక్ష్యంతోనే ఈనెల 14వ తేదీన తిరుపతి కేంద్రంగా కేంద్ర అటవీశాఖ నేతృత్వంలో దేశంలోని వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారుల సమావేశం ఏర్పాటు చేసింది. కేంద్ర అటవీ శాఖ తరపున డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ స్పెషల్ సెక్రటరీ చంద్ర ప్రకాష్ గోయల్ హాజరు కాగా.. కేంద్ర రెవెన్యూ ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు, దేశంలోని వివిధ రాష్ట్రాల అటవీ శాఖల ముఖ్య అటవీ సంరక్షణాధికారులు ఆ సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అధికారులు వివిధ రాష్ట్రాల్లో పట్టుబడి ఉన్న ఎర్ర చందనం దుంగలను తమకు ఇవ్వాలని, వాటిని కూడా వేలం వేసి వచ్చే ఆదాయంలో యాభై శాతం ఆ దుంగలను పట్టుకున్న రాష్ట్రాలకు, కేంద్ర విభాగాలకు ఇస్తామని, ఈ వ్యవహారంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఒక నోడల్ ఏజెన్సీ గా వ్యవహరించడానికి అనుమతి ఇవ్వాలని ప్రతిపాదించింది. దాదాపుగా అన్ని రాష్ట్రాల అధికారులు ఆ ప్రతిపాదనకు అంగీకారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అధికారులు మాత్రం తమ ప్రభుత్వంతో చర్చించి తమ నిర్ణయం తెలియచేస్తామన్నారు. కానీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరువాత ఎక్కువ నిల్వలు ఉన్న తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల అధికారులు ఆ ప్రతిపాదనకు అంగీకరించలేదు. తమ రాష్ట్రంలో పట్టుబడిన దుంగలను తామే వేలం వేసుకోడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ అంశంపై తర్జన భర్జన జరిగింది. ఒక దశలో ఆయా రాష్ట్రాల దాడుల్లో పట్టుబడిన ఏనుగు దంతాలు, పులి చర్మాలు వంటి వాటిని కేంద్ర వన్యమృగ సంరక్షణ చట్టాల ప్రకారం తగులబెట్టినట్టు, దుంగలను కూడా తగులబెడ్తే పోతుందని ఒడిస్సా కు చెందిన అధికారులు సూచించారు. వృక్షాల విషయంలో ఆ చట్టాలు వర్తించవని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నతాధికారి నీరబ్ కుమార్ వివరణాత్మకంగా తెలియచేసారు. అంతే కాక అంతర్జాతీయ మార్కెట్ ఆకట్టుకునే విధంగా దుంగలను గ్రేడింగ్ చేసి భారీ గోడౌన్ ను తిరుపతిలో నిర్మించి ఉన్నామని, ఇతర రాష్ట్రాలలో అటువంటి వ్యవస్థ లేదని, పైగా వివిధ దేశాల నుంచి వ్యాపారులను ఆహ్వానించి రెండుసార్లు వేలం వేసిన అనుభవం తమకు ఉందని కూడా ఆయన వాదించారు. తుది నిర్ణయం రాని దశలో ఛత్తీస్ గడ్ రాష్ట్ర ఉన్నతాధికారి ఈ అంశంపై నిపుణులు, ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని చేసిన సూచనకు అందరూ ఆమోదం తెలిపారు. ఆ కమిటీ తన నివేదికను మరో మూడు నెలల్లోనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా సమావేశంలో తీర్మానం చేశారు. మొత్తంమీద దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ఉన్న ఎర్ర చందనం దుంగలను రాష్ట్రానికి తెప్పించి వేలం వేయడం ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకోవాలన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రయత్నం ఎంతమేరకు ఫలిస్తుందనే విషయం తేలాలంటే మరో మూడు నెలలు వేచి చూడాలి.

# ఏపీలో కాపు కాక...

### పవన్ దూకుడుతో వైసీపీలో టెన్షన్

ఏలూరు, జూలై 16 :ఆంధ్రప్రదేశ్ అధికార పార్టీ వైఎస్ఆర్‌సీపీకి జనసేన పార్టీ నిద్ర లేకుండా చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. కాపు సామాజికవర్గం పూర్తిగా దూరమైతే.. గెలుపుపై ఆశలు వదులుకోవాల్సి వస్తుందన్న ఉద్దేశంతో ఉన్న వైఎస్ఆర్‌సీపీ పవన్ కల్యాణ్ దూకుడుతో టెన్షన్ పడుతోంది. దీంతో ఎప్పటికప్పుడు కొత్త కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అంబటి రాయుడు వంటి వారిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి పవన్ కల్యాణ్ కు కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నా... పెద్దగా వర్కవుట్ అవడం లేదు. అవి ఎంత వరకు ఉపయోగపడినా.. కనీసం కాపు ఓట్లలో చీలిక తీసుకు రావాలన్న లక్ష్యంతో ప్రభుత్వ పరంగా వైఎస్ఆర్‌సీపీ కొత్త ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా కాపు ల్లో బాగంగా చెప్పుకునే తూర్పుకాపు, శెట్టిబలిజ వంటి కులాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నట్లుగా చెబుతున్నారు. కాపు ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు సంబంధించి త్వరలో విధి విధానాలను ఖరారు చేయనున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. కాపుల సంక్షేమానికి ఏర్పాటయిన కాపు వెల్ఫేర్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం ఉప కులాలైన తెలగ, బలిజ, ఒంటరి కులస్తులను చేర్చారు. అయితే వీరితో పాటు తూర్పుకాపు, శెట్టిబలిజలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు జనాభా దామాషా ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కాపు కార్పొరేషన్ పరిధిలో 45 నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు ప్రభుత్వం వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద ఆర్థిక చేయూతనందిస్తోంది. బలిజలు, ఒంటరి, తెలగ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయటం ద్వారా వారిని ఆకట్టుకోవాలని నిర్ణయంచారు. నాలుగేళ్లలో కాపుల సంక్షేమానికి రూ. 32 వేల కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఉత్తరాంధ్రలో తూర్పుకాపులు, శెట్టి బలిజలతో పాటు రాయలసీమలో బలిజలు వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారు. ప్రత్యేక కార్పొరేషన్‌తో వీరికి వెసులుబాటు కల్పించాలనేది ప్రభుత్వ భావన. ఇప్పటికే బీసీ ఉపకులాలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పాదయాత్ర సందర్భంగా ఆయా వర్గాల నుంచి వచ్చిన విజ్ఞాపనలను తిరగేస్తున్నారు. ఇందులో భాగంగానే కాపు ఉప కులాల కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నాయి. ప్రభుత్వమే కొంత కార్పస్‌ఫండ్ కేటాయించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే అంశం పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు. కొత్త కార్పొరేషన్లతో రాజకీయంగా కాపు ఓట్లలో చీలిక సాధ్యమవుతుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం అ అగ్రకులాలకు సైతం కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. బీసీ కులాలకు ఏర్పాటు చేసింది. ఎన్ని కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా.. వివిధ పథకాల కింద ఖర్చు పెడుతున్న నిధులను ఈ కార్పొరేషన్ల లెక్కల్లో చూపిస్తున్నారు తప్ప కొత్తగా నిధులు ఇవ్వడం లేదు. చివరికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద ఇవ్వాల్సిన నిధులను కూడా.. ఇలా అందరికీ ఇచ్చే పథకాలకిందే చూపిస్తున్నారు. దీంతో.. కార్పొరేషన్లకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లుగా చూపిస్తున్నారు తప్ప నేరుగా కేటాయించడం లేదు. మామూలుగా ఏదైనా సామాజిక వర్గ కార్పొరేషన్ అంటే.. ప్రత్యేకంగా నిదులు కేటాయించి.. ఆ సామాజిక వర్గ యువత ఉపాధి కోసం ఆర్థిక సాయం చేస్తారు. గత నాలుగేళ్లుగా పథకాలు తప్ప..అలాంటి సాయం ఏదీ చేయడం లేదు. అందుకే ఇలాంటి కార్పొరేషన్ల వల్ల ఉపయోగం ఉండదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# పంచాయతీలకు యూనిట్‌కు రూ.9 వసూలు

- కమర్షియల్ వినియోగం లెక్కగడుతున్న ట్రాన్స్‌కో
- పైగా వడ్డీలు, చక్రవడ్డీలు, ట్రూఅప్, అడ్జస్ట్‌మెంట్ బాదుడు
- లెక్కగట్టే మీటర్లు లేకుండానే బిల్లులా ?




అమరావతి బ్యూరో : కునారిల్లిపోయిన పంచాయతీలతో విద్యుత్‌శాఖ వాణిజ్య వ్యాపారం చేస్తోంది. వీధిలైట్లకు ఇతర అవసరాలకు వాడుకునే విద్యుత్‌కు యూనిట్‌కు రూ.9 చొప్పున వసూలు చేసింది. ప్రజా ప్రయోజనం ఉన్న వీధిలైట్లకు వాణిజ్యపరంగా లెక్కగట్టడం ఎంతవరకు సమంజసమని సర్పంచులు ప్రశ్నిస్తున్నారు. విచిత్రం ఏమిటంటే ఇప్పటి వరకూ ఏ గ్రామ పంచాయతీలోనూ వీధిలైట్ల వినియోగానికి సంబంధించి మీటర్లు లేవు. అయినా ఇన్ని యూనిట్లు వాడారనే పేరుతో వాణిజ్య వినియోగంగా పరిగణించి పంచాయతీల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. విద్యుత్ బిల్లుల పేరుతో వరుసగా రూ.550 కోట్లు, రూ.238 కోట్లు, రూ.996 కోట్లు ఇలా మూడు విడతలుగా ప్రభుత్వం డబ్బులు వెనక్కు తీసుకుంది. బిల్లులు బకాయిలు కట్టేశామని సమాధానం ఇచ్చింది. అయితే ఫలానా పంచాయతీ ఇంత బిల్లు కట్టాలని గానీ, కట్టిందని గానీ వారికి ఎటువంటి నోటీసూ ఇవ్వలేదు. ఇవ్వకుండా బిల్లులు జమచేసుకోవడం విచిత్రం. పోనీ జమైనదానికి లెక్కలన్నా ఉన్నాయా అంటే అదీ లేదు. దీనిపై పంచాయతీ సర్పంచుల సంఘం కూడా కొత్త నిర్ణయానికి వచ్చింది. పంచాయతీలో వ్యాపారం చేస్తున్న నేపథ్యంలో విద్యుత్ విభాగాన్ని కూడా వాణిజ్యఖాతాలో వేసి స్తంభాలు, విద్యుత్‌లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు పన్నులు వేయాలని నిర్ణయించారు. పంచాయతీరాజ్ చట్టంలో దీనికి ప్రొవిజన్ ఉందా? లేదా? అనే అంశంపైనా చర్చించారు. సెక్షన్ 263లో విద్యుత్ విభాగానికి సంబంధించిన అంశాలు ఉన్నా అందులో బిల్లుల వసూలుపైనే ఉంది. అయితే విద్యుత్‌శాఖకు పన్నులు విధించొచ్చా? లేదా? అనే అంశంపై స్పష్టత లేదు. వివిధ విభాగాలకు సంబంధించి యూజర్ ఛార్జీలు వసూలు చేసుకునే అధికారం పంచాయతీలకు ఇస్తూ పంచాయతీరాజ్ చట్టంలో పొందుపరిచారు. ఇదే చట్టంలో విద్యుత్ సరఫరాను ప్రజోపయోగమైన విభాగంలో ఉంచారు. చట్టంలో ప్రజోపయోగమైన వెలుతురు ఇచ్చే వీధిలైట్లు అని పేర్కొన్నా విద్యుత్‌శాఖ వాణిజ్యపరంగా బిల్లులు వసూలు చేయడంపై ఏమిటనే అంశంపైనా కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. అసలు బకాయిలు ఎంత, ఎంత కట్టాలి, ఇంకా ఎంతకట్టాలి అనే లెక్కలు వచ్చినప్పుడు ప్రభుత్వం సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు రాజేంద్రప్రసాద్ తెలిపారు. యూజర్ ఛార్జీల్లో అవసరమైతే స్తంభాలకు పన్నులు వేసే అంశాన్ని తీర్మానం చేస్తామని, పంచాయతీ తీర్మానమే చెల్లుబాటవుతుందని పేర్కొన్నారు. వాణిజ్య విభాగం కింద బిల్లులు వేస్తూ, ట్రూఅప్, అడ్జస్ట్‌మెంట్ భారాలు వేస్తున్నారని, ఇదీ చాలదన్నట్లు బిల్లులకు వడ్డీలు, దానికి చక్రవడ్డీలు వేస్తున్నారని తెలిపారు. గుంటూరు జిల్లా మేడికొండూరు పంచాయతీకి రూ.40 లక్షల బకాయి ఉన్నట్లు పంపారని పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు పేర్కొన్నారు. బిల్లులు కట్టామని చెబుతున్నా వడ్డీలు వేయడం ఏమిటని సర్పంచుల సంక్షేమ సంఘం నాయకులు కృష్ణమోహన్ ప్రశ్నించారు.


# సాకారం కాని దశాబ్దాల కల..

(మొదటి పేజీ తరువాయి)

ఇతర మురుగు డ్రెయిన్ల నీరు, కైకలూరు, కలిదిండి తదితర ప్రాంతాల్లోని మురుగు పడతడిక, మోళ్లపర్రు వద్ద ఉన్న ఉప్పుటేరుల ద్వారా ప్రవహించి సముద్రంలో కలుస్తాయి. జులై నుంచి జనవరి వరకు వాటి ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహంతో సముద్రం నుంచి ఉప్పునీరు కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని డెల్టా ప్రాంతానికి ఎగదన్నకుండా నివారిస్తుంది. ఎగువ నుంచి నీటి ప్రవాహం తగ్గేసరికి సముద్రపోటుతో ఉప్పునీరు ఉప్పుటేరుల నుంచి డెల్టా ప్రాంతానికి ఎగదన్ని చౌడు భూములు మారుతున్నాయి. ప్రస్తుతం మురుగు కాలువలు, ఉప్పుటేరు నీటిని చెరువులకు తోడి వాటిలో చేపలు, రొయ్యలు సాగు చేస్తున్నారు. దాళ్వా సాగుకు సైతం ఆ నీరే దిక్కు. కొన్ని దశాబ్దాల నుంచి రెగ్యులేటర్ నిర్మాణ ప్రక్రియ ప్రతిపాదన దశలో నలుగుతోంది. ప్రజా సంకల్ప యాత్ర లో భాగంగా కైకలూరు నియోజకవర్గం లో పాదయాత్ర సందర్భంగా శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెగ్యులేటర్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అనుగుణంగా రెగ్యులేటర్ల నిర్మాణం సంబంధించిన ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారు. సముద్ర ముఖద్వారానికి రెగ్యులేటర్లు, అండర్ టర్నల్ నిర్మాణానికి రూ. 345.75 కోట్లతో జలవనరుల శాఖ అధికారులు డిజైన్ రూపొందించారు. కొల్లేరులో దుంపగడప వద్ద రెగ్యులేటర్ నిర్మాణానికి రూ. 56 కోట్లు, ఉప్పుటేరు పై పశ్చిమ గోదావరి జిల్లా సముద్రం ముఖద్వారం వద్ద రెగ్యులేటర్ నిర్మాణానికి రూ. 135 కోట్లు-, కృష్ణా జిల్లా ముఖ భాగాన రెగ్యులేటర్ నిర్మాణం కోసం రూ. 129.75 కోట్లు గరిశపూడి వద్ద అండర్ టర్నల్ నిర్మాణానికి రూ. 25 కోట్లు అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రతిపాదన ఆధారంగా నిపుణుల కమిటీ పరిశీలన పరిశీలన చేసింది. రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అయితే ఆ ప్రతిపాదనలు నేటికీ ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉంది. రెగ్యులేటర్ల నిర్మాణం చేపడితే భవిష్యత్తులో కొల్లేరు ప్రాంతంలో సాగునీటి ఎద్దడి నుంచి గట్టెక్కేందుకు అవకాశం ఉంటుంది.

# మహానగరాల తరహాలో మల్టీప్లెక్స్ భవనాలు..

### ప్రయోగాత్మకంగా తిరుపతిలో స్మార్ట్ సిటీ



అమరావతి, : నగరాల్లో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని వాహనాల రద్దీని నియంత్రించడంతో పాటు ఆర్థికాభివృద్ధి సాధన దిశగా నగరపాలక సంస్థలను తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణకు మహా నగరాల తరహాలో మల్టి స్టోరీడ్ భవనాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోం ది. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న తిరుపతి స్మార్ట్ సిటీలో ముందుగా ప్రయోగాత్మకంగా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. తిరుపతి రైల్వే స్టేషన్ విష్ణునివాసం సమీపంలో బహుళ అంతస్తుల భవనంలో వాహనాల పార్కింగ్‌కు అనువుగా నిర్మాణాలు చేపట్టనుంది. గ్రౌండ్ ఫ్లోర్‌తో సహా మొత్తం భవనంలో 400కు పైగా కార్లతో పాటు టూ వీలర్ల పార్కింగ్‌కు అవకాశం ఉండేలా తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిజైన్లకు రూపకల్పన చేసింది. భవనంలోనే మల్టీ ఫ్లెక్స్ థియేటర్‌తో పాటు ఫుడ్ కోర్టు నిర్మాణంతో ఆదాయంతో పాటు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించినట్లవుతుందని పురపాలకశాఖ భావిస్తోంది.. తిరుపతిలో విజయవంతంగా పూర్తయితే విశాఖపట్నం, విజయవాడలో కూడా ఇలాంటి బహుళ అంతస్తుల పార్కింగ్ భవనాల నిర్మాణం జరపాలని యోచిస్తోంది. తిరుపతిలో ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం తరలివచ్చే లక్షలాది మంది భక్తులతో పాటు వాహనాల పార్కింగ్ అతిపెద్ద సమస్యగా మారింది. ఈ కారణంగా ముందుగా తిరుపతిని పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. మల్టిలెవల్ కార్ పార్కింగ్ బిల్డింగ్ కాంప్లెక్స్‌ను విష్ణునివాసం ప్రాంతంలో మునిసిపల్ కార్పొరేషన్‌కు ఉన్న 3494 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తిరుపతి నగర నడిబొడ్డున ఉన్న ఈ ప్రాంతంలో పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే ఒకింత వెసులుబాటు కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు. మొత్తం 1,63,515 చదరపు అడుగుల్లో సెల్లార్‌తో పాటు 7 అప్పర్ ఫ్లోర్లను నిర్మిస్తారు. 35.5 మీటర్ల ఎత్తుతో మల్టి ప్లక్ థియేటర్ మూడు స్క్రీన్లతో ఏర్పాటు కానున్నాయి. భవనానికి 19 శాతం ల్యాండ్ స్కేప్, 34 శాతం డ్రైవ్ వేస్, 47 శాతం బిల్డింగ్ ఫుట్ ప్రింట్‌లకు నిర్దేశించారు. 20 శాతం కామన్ ఏరియాతో పాటు 27 శాతం స్టెయిర్ కేస్, మరో 53 శాతం రెంటల్ స్పేస్‌కు డిజైన్లు రూపొందించారు. బేస్‌మెంట్ ఏరియాలో 118 కార్లు, 4,5 ఫ్లోర్లలో 51 చొప్పున, సెవెంత్ ఫ్లోర్‌లో 102 కార్ల పార్కింగ్ సౌలభ్యం కల్పిస్తారు. 550 సీటింగ్ సామర్థ్యంతో మల్టి ప్లక్స్ థియేటర్లు ఏర్పాటవుతాయి. పురపాలకశాఖ ప్రజారోగ్య విభాగం ఈఎన్‌సీ రూ. 50 కోట్లకు సాంకేతిక అనుమతులు మంజూరు చేశారు. కాగా 38, 98,25,801 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించేందుకు బిడ్‌లను ఆహ్వానించారు. ఈరోడ్‌కు చెందిన ఆర్ఆర్ తులసీ బిల్డర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 40,89,27,265 కోట్లకు టెండర్లను దక్కించుకుంది. తిరుపతి స్మార్ట్ సిటీ అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆదేశాల మేరకు పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత నేతృత్వంలో త్వరితగతిన ప్రాజెక్టు పనులు పూర్తిచేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా తిరుపతికి ఇప్పటికే అనేక ప్రాజెక్టులు వచ్చాయి. శ్రీనివాస సేతు, సోలార్ ప్రాజెక్టు, సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్, ఉద్యానవనాల అభివృద్ధి, వినాయకసాగర్ ప్రాజెక్టు, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం తదితర నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌లో డ్రెయినేజీ, సీవేజీ, వర్షపునీటి నిర్వహణ, అగ్నిమాపక సదుపాయాలతో పాటు తగిన వెంటిలేషన్‌తో నిర్మించేందుకు డిజైన్లు రూపొందించారు. వాహనాల రాకపోకలకు అనువుగా పాదచారులకు మరోవైపున స్థల కేటాయింపు చేశారు. రెవెన్యూ జనరేటెడ్ ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటున్న ఈ బహుళ అంతస్తుల భవన పార్కింగ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆయా నగరపాలక సంస్థల్లో చేపట్టే అభివృద్ధి పనులకే వినియోగించనున్నట్లు పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి తెలిపారు

## ప్రత్యేక అలంకరణలో మాతృశ్రీ గండిపోచమ్మ



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం లోని కుమారదేవం లో గోదావరి నదీతీరంలో వెలసిన మాతృశ్రీ గండి పోచమ్మ అమ్మవారికి ఆషాఢ మాసం పురస్కరించుకుని ఈరోజు శాకాంబరీ అలంకరణ కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది, కూరగాయల అలంకరణకు కాపవరము కి చెందిన కూరగాయల వర్తకసంగం వారు కూరగాయలు సమకూర్చారు. ఈ ప్రత్యేక అలంకరణను దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి శ్రీమతి సి. హెచ్. వెంకటలక్ష్మి దగ్గరుండి జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ హనీష్



నందిగామ జులై 16 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రత పరిరక్షణ కొరకు కమిషనర్ కాంతి రానా టాటా ఆదేశాల మేరకు ఏసిపి జనార్దన్ నాయుడు ఆధ్వర్యంలో సిఐ హనీష్ పట్టణ పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ఆదివారం కౌన్సి లింగ్ నిర్వహించారుఈ సందర్భంగా సిఐ హనీష్ రౌ డీషీటర్లతో మాట్లాడుతూ ప్రజాశాంతికి భంగం కలి గించే విధముగా రౌడీ షీటర్లు ఏ విధమైన అవంత రా లు కలిగించరాదని చట్టానికి అనుగుణంగా నడుచు కోవాలనిచట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని కేసులు నమోదు చేస్తామని సీఐ అన్నారుఈ కార్యక్రమంలో ఎస్సై పండు దొర పోలీస్ సిబ్బంది పా ల్గొన్నారు

## పాలడుగుకు పితృయోగం



నూజివీడు, జూలై 16, ప్రజాపాలన ప్రతినిధి: ఆగిరిపల్లి మండలం శ్రీ భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ, భాగస్వామ్య నిర్వాహకులు పాలడుగు వెంకట శ్రీనివాసరావు తండ్రి వెంకటేశ్వరరావు శనివారం ఆగిరిపల్లిలో మధ్యాహ్నం గుండె పోటుతో మృతి చెందారు. ఆదివారం మండలంలోని పలువురు ప్రముఖులు వెంకటేశ్వరరావు భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. విజయవాడలో ఆయన స్వగృహం వద్ద నుండి అంతిమయాత్ర నిర్వహించినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

## ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొటెక్షన్ సభ్యులకు ఒకరోజు శిక్షణా తరగతులు



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : ఆదివారం మధ్య ప్రదేశ్ రాజధాని భోపాల్ నగరంలో 'ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొటె క్షన్' (ఎఐసిపిఒ) అధ్వర్యంలో ఎఐస పిఒ కమిటీ సభ్యులకు ఒకరోజు శిక్షణా తరగతులు జరిగాయి. ఎఐస పిఒ జాతీయ అధ్యక్షులు హరిశంకర శుక్లా అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు మరియు అనేకమంది కార్య నిర్వాహక సభ్యులు పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులలో డాక్టర్ శ్రీధర్ పాండే, సైంటిస్ట్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, శ్రీ రాజేష్ పిళ్లై, జిల్లా కంట్రోలర్, తూనికలు మరియు కొలతల విభాగం మరియు డా. దేవేంద్ర దూబే, ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, పాల్గొని ఎఐసిపిఒ సభ్యులకు ఆయా విభాగాల్లో వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా తరగతులకు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు కాట్రగడ్డ సురేష్ మరియు యన్ టి యార్ జిల్లా స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు కాట్రగడ్డ సుజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఐసిపిఒ జాతీయ అధ్యక్షుడు హరిశంకర శుక్లా ఆంధ్రప్రదేశ్ లో ఎఐసిపిఒ కార్యక్రమాలను ప్రశంసిస్తూ, మరింత ఉధృతంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ కొరకు, వినియోగదారుల రక్షణ చట్టం- 2019 అమలు కొరకు కృషిచేయాలని అన్నారు . జాతీయ అధ్యక్షుడు హరిశంకర శుక్లా, జాతీయ ఉపాధ్యక్షుడు ఓం భరద్వాజ, మధ్యప్రదేశ్ అధ్యక్షుడు సందీప్ సూరి మరియు పలువురు జాతీయ సభ్యులు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు కాట్రగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలి

### ప్రతి పేదవానికి అర్హతగల సంక్షేమ పథకాలన్నీ అందజేయాలన్నదే జగనన్న ప్రభుత్వ ధ్యేయం

### నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి







పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 16.( ప్రజాపాలన ప్రతినిధి. )జగనన్న సురక్షతో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలి.ప్రతి పేదవానికి అర్హతగల సంక్షేమ పథకాలన్నీ అందజేయాలన్నదే జగనన్న ప్రభుత్వ ధ్యేయం. అని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 24వ వార్డ్ అనగా ప్రశాంత్ నగర్ పరిధిలోగల సచివాలయంలో 8.30 కోట్లలతో సంక్షేమ పథకాలు ద్వారా లబ్దిదారులకు అందజేశాం, 2.51 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్ట్ లు, మన బడి ద్వారా నాడుబినేడు, బీసీ కమ్యూనిటీ హాల్, గడప గడప ద్వారా అభివృద్ధి శ్రీకారం చేసిన. ఆదివారం నరసరావుపేట పట్టణంలోని పట్టణంలోని 24వ వార్డు అనగా పాలపాడు రోడ్డులోని ఆంజనేయస్వామి గుడి సమీపంలో ప్రశాంత్ నగర్, సంబంధిత సచివాలయంలో "జగనన్న సురక్ష" కార్యక్రమం ప్రభుత్వ అధికారులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలసి "జగనన్న సురక్ష" క్యాంపుని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి జగనన్న సంక్షేమ పథకాలు అందాలని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు వేసి దరఖాస్తు ముందు తీసుకొని సంవత్సరం తర్వాత పనిచేస్తారని అలాంటి జన్మభూమి కమిటీలు కాదని, వాలంటీర్ ధర ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పవన్ కళ్యాణ్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. అనంతరం ఆదాయ, కుల, జనన మరణ, తదితర 11 రకాల సర్టిఫికెట్లను పైసా ఖర్చు లేకుండా లబ్ధిదారులకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ రోజు 24వ వార్డ్ లోని సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న వివిధ అర్జీలను తక్షణమే పరిశీలించి అర్హత కలిగిన ధ్రువీకరణ పత్రాలను గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డ్ ఇన్చార్జిలు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పెద్ద ఎత్తున వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సు కోసమే వైఎస్ఆర్ జలకళ

### మాచర్ల ఎమ్మెల్యే కృషితో కారంపూడి మండలనికి సుమారు 70 బోర్లు మంజూరు



కారంపూడి..జులై 16..ప్రజాపాలన... ప్రతినిధి:పేదరైతులకు సాగునిటీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం వైఎస్ఆర్ జలకళ పథకం ప్రవేశపెట్టిందని ఈ పథకం కింద కారంపూడి మండలానికి సంబంధించి ఇప్పటికే మొదటి విడతగా 70 బోర్లు మంజురు అయ్యాయని ఎంపీపీ మేకల. శారదశ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం అయన ప్రజాపాలన ప్రతినిధి తో మాట్లాడుతూ సన్న చిన్నకారు రైతులు పొలాలలో బోర్లు వేసుకోవాలంటే వారికీ ఆర్థిక ఇబ్బందులు ఎదురై బోర్లు కూడా వేసుకోలేని పరిస్థితిలో ఉన్న రైతులకు ప్రభుత్వం వైఎస్ఆర్ జలకళ పథకం ప్రవేశపెట్టిందని మాచర్ల ఎమ్మెల్యే పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి చొరవతో ప్రత్యేక కృషితో మండలంలో బోర్లు వేయించే కార్యక్రమం చురుగ్గా సాగుతుందని అయన అన్నారు.సాగునీటి సౌకర్యం లేని ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం వైఎస్ఆర్ జలకళ పథకం కింద ఉచితంగా బోరు వేయించి కరెంటు సౌకర్యం కల్పించటంతో పాటు ఉచితంగా మోటార్ ను కూడా అందిస్తుందని అయన అన్నారు. ఇప్పటికే మండలంలో కారంపూడి 31, శంకరపురం 12, ఒప్పిచర్ల 6, గాదెవారిపల్లి 2, చినగార్లపాడు 2, పెదకొదమగుండ్ల 10, పేటసన్నేగండ్ల 6, కాకానివారిపాలెం 2 చొప్పున మండలంలో సుమారు 70 మొదటివిడతగా మంజూరు అయ్యాయని ఇప్పటికే వీటికి సంబంధించి బోర్లు కూడా దాదాపుగా వేయటం జరిగిందని చిన్న సన్నకారు రైతుల కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టి రైతుల మేలు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అయన అన్నారు. జలకళ పథకం నిరంతర ప్రక్రియ పథకం అని అర్హత ఉన్న రైతులు ఆయా గ్రామసచివాలయలలో పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకొని వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని సన్న చిన్నకారు రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇది ఇలా ఉండగా మండలంలోని చింతపల్లి గ్రామంలో జలకళ పథకం ద్వారా నూతనంగా వేస్తున్న బోరుకు ఎంపిపి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అలాగే కారంపూడిలో కూడా జలకళ ద్వారా అనేక మంది రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకొని బోర్లు వేయించుకున్నారు.

## శాకాంబరిగా దేవిగా పుంతలో ముసలమ్మ



నరసాపురం, జూలై 16 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక 7 వ వార్డు పాలంకివారి వీధిలో కొలువై ఉండి కొలిచిన భక్తులకు కొంగు బంగారమై విరాజిల్లుతున్న పుంతలో ముసలమ్మ అమ్మవారు భక్తులకు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం పుంతలో ముసలమ్మ అమ్మవారిని పలు రకాల కూరగాయలు, ఆకుకూరలతో శాకాంబరీ మాతగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలలో కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు గుగ్గిలపు సూర్యనారాయణ, సంకు భాస్కరనాయుడు తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకాంబరీ మాతగా దర్శనమిచ్చిన పుంతలో ముసలమ్మ అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## గుర్రపాలెం భూ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి: కర్నాకుల



జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 270/2ఎ లో ఉన్న 10 ఎకరాల 9 సెంట్ల భూ సమస్యలపై సోమవారం నాడు కలెక్టర్ ఆఫీస్ ముట్టడి స్తామని ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తెలిపారు. జగ్గంపేట మండలం రామవరం శివారు రంగవల్లి నగర్ లో ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ భూమి కోసం గుర్రప్పాలెం లో ఉన్న దళితులు, పేదలు చేసుకుని ఉండేవారని,ప్రస్తుతం ఆ భూమిని %ాా=జూ% జగ్గంపేట ఎమ్మెల్యే అనుచరులు ఆక్రమించుకొని,దౌర్జన్యంగా లాగేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ విషయంపై గత ఆరు నెలలుగా స్థానిక ఎమ్మార్వో,ఆర్డీవో గారికి అనేకమార్లు విన్నవించుకున్నా ఫలితం లేదన్నారు. ఈ విషయం కలెక్టర్ వారి దృష్టికి తీసుకు వెళితే ఇక్కడ ఉన్న అధికారులకు హెచ్చరిక బోర్డులు తీసేయమని, వారికి భూమి అప్పగించమని చెప్పినగాని %=ఊ% గారు గ్రామం వస్తాము అని చెప్పి నాలుగు వారాలు గడిచాయి. కలెక్టర్ గారి మాటలు పట్టించుకోకుండా రాజకీయ నాయకులకి వత్తాసు పలుకుతున్నారని ఆయన విమర్శించారు. లిబడుగు బలహీన వర్గాల కోసం జగనన్న ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ప్రకటనలు చేస్తున్నారు తప్ప ఇక్కడ రాజకీయం దందా నడుస్తుందని ఆయన తెలిపారు. లి అందుకే గుర్రప్పాలెం భూమి విషయంలో సోమవారం నాడు కలెక్టరేట్ మట్టడీస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ సమావేశంలో రైతు కూలి సంఘం సహాయ కార్యదర్శి కే సతీష్,డివిజన్ నాయకులు సురేష్ , పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి నాయకురాలు దేవి పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 17, జులై 2023

# ఆటో డ్రైవర్లను ఆదుకోరే!


రవాణా రంగంలో అత్యధిక మంది ప్రయాణికులకు సేవలందిస్తున్న వారిలో ఆటో రిక్షా డ్రైవర్లది కీలక స్థానం. అయినా కూడా "దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు" చందంగా వారి బతుకులున్నాయి. ఉన్నత చదువులు చదువుకున్నా ఉద్యోగాలు రాక, ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించక ఆటో డ్రైవర్లుగా జీవనోపాధి పొందుతున్నారు. నేడు గ్రామాలు, పట్టణాలలో నిరుద్యోగం పెరగడం, ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో చాలా మంది నిరుద్యోగులు ఆటో డ్రైవర్లుగా బతుకుతున్నారు. మారుమూల గ్రామాల నుండి పట్టణాలకు సమయంతో నిమిత్తం లేకుండా రాత్రి, పగలు ప్రయాణికులకు సేవలందిస్తూ అరకొర ఆదాయాలతో జీవనం సాగిస్తున్నారు. ఆటోల కొనుగోలుకు గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల వారికి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలను బ్యాంకుల నుండి ప్రభుత్వం అందించేది. ప్రస్తుతం ప్రభుత్వము, బ్యాంకుల ద్వారా ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఫైనాన్స్ కంపెనీల వద్ద అప్పు చేస్తున్నారు. ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీలకు అధిక వడ్డీలు చెల్లించలేక అనేక అవస్థలు పడుతున్నారు. ఒక ఆటో ఖరీదు రూ.3,00,000 దాటిపోవడంతో ఫైనాన్స్ వడ్డీలు, కిస్తీలు మరింత భారంగా తయారయ్యాయి. కిస్తీలు పెండింగ్ ఉన్నాయని ఎటువంటి నోటీసులు గాని, చట్టబద్ధ నిబంధనలను పాటించకుండా దౌర్జన్యంగా ఆటోలను స్వాధీనం చేసుకొని, అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఫైనాన్సు కంపెనీలను అదుపు చేసే చట్టాలున్నా వాటి పట్ల ఆటో డ్రైవర్లకు సరైన అవగాహన లేకపోవడంతో జీవనోపాధిని కోల్పోతున్నారు. తద్వారా వారి కుటుంబాలు ఆర్థిక సమస్యల్లో కూరుకుపోతున్నాయి.ఆటో డ్రైవర్లు రోజుకి 12 గంటలు పనిచేసినా రూ.600 నుండి రూ.800 వరకు మాత్రమే సంపాదించగలుగుతున్నారు. ఇందులో ఫైనాన్స్ కిస్తీలకు రూ.300 మినహాయిస్తే ఇంధనం ఖర్చు రూ.300 వుంటుంది. అన్ని ఖర్చులూ పోను రూ.200 నుండి రూ.300 మాత్రమే ఇంటికి చేరుతోంది. దీనికితోడు పోలీసులు విధించే చలానాలు కట్టాలంటే అప్పులు చేయాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.ప్రమాదాలు జరిగినా కుటుంబంలో ఎవరైనా అనారోగ్యం పాలైనా వడ్డీలకు అప్పు చేసి వైద్యం చేయించడం తప్ప ఇఎస్ఐ సౌకర్యం కూడా లేదు. పిల్లల చదువుల నుండి పెళ్లిళ్ల వరకు ఏ కార్యక్రమానికైనా అప్పులు చేయాల్సిందే. సంవత్సరానికి ఒక్కసారి కూడా కొత్త బట్టలు కొనుక్కోలేని దయనీయ పరిస్థితి నెలకొన్నది. కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ స్వయం ఉపాధి పొందుతున్న రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వ సహాయం ఎండమావిగా తయారైంది. రవాణా రంగంలో మిగిలిన వాహనాల డ్రైవర్లందరితో కలిపి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని....46వ లేబర్ కమిషన్ సిఫార్సు చేసినప్పటికీ... తెలుగు రాష్ట్రాలలో నేటికీ సంక్షేమ బోర్డు ఊసే లేదు.కరోనా కాలంలోను, ఆ తర్వాత కిరాయిలు లేక కుటుంబ పోషణ కష్టమై తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ మరింత భారాలను మోపాయి. రిజిస్ట్రేషన్ చార్జీలు, ఫిట్‌నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్ చార్జీల పెంపు, స్పేర్ పార్ట్స్ (విడిభాగాల)పై జి.ఎస్.టి పేరుతో కోట్లాది రూపాయలు ప్రభుత్వాలకు సంపాదించి పెడుతున్నా కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఆటో డ్రైవర్లపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయి. కనీసం ఆటోలను నిలుపుకునేందుకు పార్కింగ్ స్థలాలను కూడా కేటాయించక పోవడంతో ఆటోవాలాలు తమ రోజువారీ సంపాదనలో అధిక భాగం పోలీసులు విధించే 'నో పార్కింగ్' చలానాలకు చెల్లించాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రవాణా రంగ చట్ట సవరణ ఫలితంగా వాహనాలపై విధించే ఫైన్లు అనేక రెట్లు పెరిగిపోయాయి. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా, సింగిల్ ఓనర్లను నష్టాలుపాలు చేసేలా, కేంద్ర ప్రభుత్వం రవాణా రంగ చట్ట సవరణ చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్ట సవరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన జీవో నెంబర్ 21 ఆటో డ్రైవర్లకు ఉరితాడులా తయారైంది. ఒకపక్క పోలీసులు మరోవైపు ఆర్టీవో ఆఫీసులో ఏజెంట్ల వేధింపులు మరింత భారంగా మారాయి. పేరుకి ఏజెంట్ల వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసినా, ఆర్టీవో ఆఫీసుల్లో ఏజెంట్లు లేకుండా నేరుగా వెళ్లిన వారికి అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. రూ. 450 ఉన్న రిజిస్ట్రేషన్‌కు రూ.1200 వసూలు చేస్తున్నారని, రూ. 660 ఉన్న ఫిట్‌నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ కోసం రూ. 2000 చెల్లిస్తున్నామని, రూ. 600 ఉన్న పర్మిట్ ఫీజును రూ. 1000 ఏజెంట్లకు ఇవ్వకుంటే పని జరగడం లేదని, ఆటోవాలాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఆటో రిక్షా రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ఆటో డ్రైవర్లు నిత్యం రోడ్లపై ప్రమాదాలకు గురవుతున్నారని, అటువంటి సమయంలో సరైన వైద్యం అందక, కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో ప్రాణాలు కోల్పోతున్నారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి.సంక్షేమ పథకాలను తనకంటే ఎక్కువగా ఎవరూ అందించడం లేదని గొప్పగా చెప్పుకునే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి వాహనమిత్ర పథకాన్ని కొద్ది మంది ఓనర్లకు ఇచ్చి ఆటో రిక్షా డ్రైవర్లందరికీ ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారు. మన రాష్ట్రంలో దాదాపు 12,64,000 పైగా ఆటోలు ఉన్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఒక్కో ఆటోకు ఇద్దరు డ్రైవర్ల చొప్పున దాదాపు 25 లక్షల మంది ఉన్నారు. ఉదాహరణకు 2022 సంవత్సరంలో వాహన మిత్ర లబ్ధిదారుల సంఖ్య 2 లక్షల 61 వేలు మాత్రమే. ఈ లెక్కన లబ్ధి పొందిన వారు 15 శాతం మించలేదు. ఉద్యోగ కల్పన పేరుతో కార్పొరేట్ కంపెనీలకు వేల ఎకరాలు కేటాయించే ప్రభుత్వాలు ఆటో డ్రైవర్లకు ఉండేందుకు గృహ వసతి కల్పించకపోవడం అత్యంత దారుణం. లక్షల మందికి ఉపాధి కల్పించే ఆటో రిక్షా రంగానికి ప్రభుత్వం అందించే సాయం గుండు సున్నా.ఉద్యోగాల కల్పన పేరుతో, కార్పోరేట్లకు వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం, స్వయం ఉపాధి పొందుతున్న ఆటో రిక్షా కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎటువంటి సామాజిక భద్రత లేని ఆటో డ్రైవర్ల జీవన ప్రమాణాలను పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలి. వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.

# అటూ ఇటూ స్వేచ్ఛకే దెబ్బ

వేమన అన్నట్టు చిత్తశుద్ధి లేకుండా చేసే పని ఏదైనా పక్కదోవ పట్టడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా దేశాన్ని పాలించే ప్రభుత్వాధినేతల విషయంలో ఇది మరింత సత్యం. విధానాలు, చట్టాల రూపకల్పనలో మౌలికంగా ఉద్దేశం మంచిదైతే ఫలితం ఉపయోగకరంగా వుంటుంది. భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతుంది. దుర్నీతితో వ్యవహరిస్తే చెప్పేదొకటి చేసేదొకటిగా పరిణమిస్తుంది. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో చాలాసార్లు ప్రకటిత లక్ష్యాలకు, కనిపించే ప్రభావాలకు పొంతన లేకుండా పోవడం రివాజుగా మారింది. దేశభక్తి, ప్రజా శ్రేయస్సు వంటి గంభీరోక్తులతో తీసుకొచ్చే చట్టాలు, చేసే నిర్ణయాలు ఆచరణలో ప్రజా కంటకంగా తయారవుతున్నాయి. వీటిపై పోరాటాలు చేయవలసి వస్తున్నది. అందులోనూ దేశ పౌరుల ప్రాథమిక హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛలకు అడుగడుగునా ఆటంకాలు తప్పడం లేదు. భిన్నమైన కోణాలలో తీసుకొస్తున్న రెండు చట్టాల రూపురేఖలు కూడా ఆచరణలో ప్రజాస్వేచ్ఛకు, హక్కులకు భంగకరంగా మారడం ఈ క్రమంలో తాజా పరిణామం. మొదటే చెప్పినట్టు అసలు ఉద్దేశం కుట్రపూరితం గనక జరుగుతున్న విపరీతమిది, ఈ రెండు చట్టాలు కూడా ప్రజా రక్షణ, స్వేచ్ఛ పేరుతోనే తీసుకురావడం మరింత విపరీతం. ఇందులో ఒకటి డిపిడిపి అనే డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్ 2023. మరొకటి ఫ్యాక్ట్ చెక్ యూనిట్ (ఎఫ్‌సియు) ముసాయిదా. వీటిపై న్యాయస్థానాలు, న్యాయమూర్తులే ఆందోళన వెలిబుచ్చుతున్న పరిస్థితి.

**డేటా పరిరక్షణ సవాలు**

ముందు డేటా పరిరక్షణ చట్టం తీసుకుందాం. ఇదిప్పుడు అంతర్జాతీయ సమస్య. మామూలు మనుషుల నుంచి ప్రముఖుల వరకూ ప్రతిఒక్కరి వ్యక్తిగత వివరాలు చిన్న చిన్న అంశాలతో సహా డేటా అపహరించబడుతున్నది. మనం ఒక చొక్కా కొంటే వెంటనే మనకు మరిన్ని బ్రాండ్ల చొక్కాల గురించి సమాచారం వచ్చేస్తుంది. మనం యూ ట్యూబ్‌లో ఒక వీడియో చూస్తే మరుక్షణంలో అలాంటి వీడియోలే వరుసగా వచ్చేస్తున్నాయి. ఒక బ్యాంకులో రుణం కోసం ప్రయత్నిస్తే వేము అప్పిస్తామంటూ మరిన్ని సందేశాలు. ఒక రోజు టికెట్ బుక్ చేసుకుంటే వెంటనే దానికి సంబంధించిన మెసేజ్‌లు. మందుల గురించీ. ఇళ్ల గురించి ఒకటేమిటి.. రాజకీయంగానూ మీ భావాలను బట్టి సందేశాలు. కొన్నిసార్లు ఫోన్‌కాల్స్, ఇదంతా ఎలా జరుగుతుంది? బిగ్ డేటా చౌర్యం వల్లనే, ఆధార్ కార్డు సమాచారం అమ్ముతామని బేరాలు పెట్టి దొరికిపోయిన వారి గురించి చూశామంటే ఈ కారణం వల్లనే, పెగాసస్ మాల్‌వేర్ గురించిన కథనాలు కొంతకాలం కిందట ప్రపంచ వ్యాపితంగా సంచలనమయ్యాయి. దానిపై సుప్రీంకోర్టు విచారణ జరిపి వేసిన కమిటీ ఏదో సాంకేతికమైన నివేదిక ఇచ్చి ముగించింది. ప్రభుత్వం నేరుగా చెప్పకుండా తప్పించుకుంది. పాత్రికేయులు, మీడియా వ్యక్తులు, ప్రతిపక్ష నాయకుల డేటా పైన నిఘా వేసేందుకే ఇజ్రాయిల్ దగ్గర పెగాసస్ కొన్నట్టు వెల్లడైంది. చివరకు ఇది ఆ దేశ పార్లమెంటులోనూ రభసకు దారితీసింది, ఈ డేటాతో ఎన్నికల మార్కెటింగ్ సంస్థలు, వాణిజ్య సంస్థలు, వివిధ రకాల సేవలందించే సంస్థలు మన వివరాలు తెలుసుకుంటున్నాయనేది అందరికీ అనుభవమే. సోషల్ మీడియాలో పాలక పార్టీలు వాటితో యుద్ధం చేసుకుంటాయి. అయితే ఈ క్రమంలో పౌరుల వ్యక్తిగత వివరాలు కూడా బహిర్గతమై గోప్యత అంటూ లేకపోవడం అభద్రతకు కారణమైంది. దాంతో డేటా పరిరక్షణ బిల్లు ముసాయిదా రూపొందించడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.ఎన్ శ్రీకృష్ణ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది (ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యపై కమిటీకి ఈయనే నాయకత్వం వహించారు). ఈ కమిటీ అనేక సూచనలు, సిఫార్సులు చేసింది. 2018లో వారు తమ నివేదిక సమర్పించారు. దానిపై విస్తారమైన చర్చ జరిగింది. కాని ప్రభుత్వం అమలుకు చర్యలు తీసుకోలేదు. తర్వాత దాన్ని సెలెక్ట్



కమిటీకి పంపారు. ఈ లోగా పెగాసస్ వంటి సంచలనాలు బయటకు వచ్చాయి. ఆ సమయంలో జస్టిస్ శ్రీకృష్ణ మాట్లాడుతూ డేటా పరిరక్షణ బిల్లు గనక అమలు చేసి వుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఎందుకంటే డేటా పరిరక్షణకు అందులో ఒక పటిష్టమైన యంత్రాంగాన్ని, కొన్ని పద్ధతులను ప్రతిపాదించారు.

**ప్రాథమిక హక్కులకే భంగం**

చాలా కాలం గడిచిన తర్వాత ఇప్పుడు ప్రభుత్వం డిపిడిపి పేరిట ఈ బిల్లు ముసాయిదా విడుదల చేసింది. ఈ నెలలో మొదలయ్యే పార్లమెంటు సమావేశాలలో దీన్ని ప్రవేశపెడతారని భావిస్తున్నారు. సామాన్య పౌరులు కూడా తమ డేటా ఎవరో సంగ్రహించారని అనుమానం కలిగితే నిపుణుల కమిటీకి ఫిర్యాదు చేసే అవకాశం కల్పిస్తున్నట్టు ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నది. కాని ఇందులో ప్రభుత్వానికి మాత్రం ఎలాంటి ఆంక్షలు లేకుండా చేసింది. దీనిపై అనేక అభ్యంతరాలు, అనుమానాలు వచ్చాయి. మరెవరో కాకుండా సాక్షాత్తూ జస్టిస్ శ్రీకృష్ణ తీవ్ర విమర్శ చేశారు. ఈ బిల్లు వ్యక్తిగత, ఆంతరంగిక డేటాలో ప్రభుత్వం తల దూర్చడానికి ఎక్కడ లేని అవకాశమిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ప్రభుత్వ సంస్థల జోక్యానికి మినహాయింపు ఇవ్వడం చాలా ఆందోళన కలిగిస్తున్నది, ఇందులో డేటా గోప్యతకు సంబంధింది వ్యక్తుల స్వేచ్ఛకు, ప్రాథమిక హక్కుకు రక్షణ ఇవ్వడం కంటే ప్రభుత్వ విశృంఖల జోక్యానికి అవకాశమే ఎక్కువగా వుందని ఆయన న్నారు. ఈ యంత్రాంగానికి బాధ్యుడుగా నియమించబడే అధికారి ప్రభుత్వ కీలుబొమ్మలా వుండాల్సిందే. 2018 ముసాయిదాలో వేము క్రియాశీలమైన స్వతంత్రమైన నియంత్రణాధికారి వుండాలని ప్రతిపాదించాము. కాని ఇందులో వారి అర్హత, పదవీ కాలం ప్రతిదీ ప్రభుత్వ నిర్ణయం మేరకే జరగాల్సి వుంటుంది. ఇది గత బిల్లుకన్నా దారుణంగా వుంటుంది అని స్పష్టం చేశారు. ఏదైనా నేరాన్ని లేదా చట్ట వుల్లంఘనను అడ్డుకోవడానికి, దర్యాప్తు చేయడానికి అవసరమైన సందర్భాల్లో ఈ చట్టం వర్తించదు. న్యాయస్థానంలో ట్రిబ్యునల్‌లో లేదా మరేదైనా న్యాయ సంబంధమైన వ్యవహారంలో కూడా డేటా తీసుకోవచ్చునని వెసులుబాటు కల్పిస్తున్నది. ఇంతా చేసి ఒకవేళ ఏదైనా ఉల్లంఘన జరిగితే జరిమానా 500 రూపాయలు మాత్రమేనట!

**సర్కారు చెప్పేదే సత్యమా?**

ఇది స్వయంగా ముంబాయి హైకోర్టుకు వచ్చిన సందేహం. మీడియాలో సోషల్ మీడియాలో ఫేక్ వార్తలను నియంత్రించే పేరిట ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) ఫ్యాక్ట్ చెక్ యూనిట్ (ఎఫ్‌సియు) ఏర్పాటు చేసేందుకు అధికారమిస్తున్న నిబంధనపై హైకోర్టు విచారణ చేపట్టింది. సోషల్ మీడియా ఇంతగా విస్తరించక ముందు ఇన్ఫర్మేషన్ చట్టం 2000 సెక్షన్ 69(1) పనిచేస్తూ వచ్చింది. మారిన పరిస్థితులలో ఆ చట్టం సరిపోలేదని 2019లో ఫేక్ వార్తల అదుపునకు పిఐబి కమిటీని వేశారు. 2021లో కొత్త సవరణ తీసుకొచ్చారు. వాటి ప్రకారం బనాయించిన అనేక కేసులు సుప్రీం కోర్టు ముందు విచారణలో వున్నాయి. చాలాసార్లు అత్యున్నత న్యాయమూర్తులే వీటిపై విమర్శలు చేశారు, కేంద్రం తన వైఖరి చెప్పాలని తాఖీదులిచ్చారు. కేంద్రం ఆరు నెలల గడువు కోరింది. ఈ కాలంలో ఆ ఆంక్షలు అమలులో వుండవని సుప్రీంకోర్టు ప్రకటించింది. మరోవైపు 2021 సమాచార సాంకేతిక పరిజ్ఞానం నిబంధనల సవరణ ముసాయిదాలో వ్యూహాత్మకంగా కేంద్రం కొత్త ఎత్తు ఎత్తింది. ఆ ప్రకారం పిఐబి నియమించే ఫేక్‌వార్తల నియంత్రణ కమిటీ లేదా ప్రభుత్వం అందుకోసం నియమించే మరేదైనా కమిటీకి ఏకపక్ష నిషేధ అధికారం కల్పించారు. పైకి చెప్పడానికి ఆన్‌లైన్ గేమింగ్ నిరోధించడానికి ఈ చట్టం తెచ్చామన్నారు. కానీ సోషల్ మీడియా వేదికలలో అంటే యూట్యూబ్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, ఓటిటి వంటి వాటిలో వచ్చిన వార్తా కథనాలు (కంటెంట్) అవాస్తవమైతే వాటిని తొలగించే అధికారం పిఐబికి వుంటుందని ప్రతిపాదించారు. వాటిని తీసేయవలసిందిగా ఆదేశిస్తే మధ్యంతర వ్యవస్థలైన అగ్రిగేటర్లు (యూట్యూబ్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, ఓటిటి సంస్థలు) అమలు చేయవలసి వుంటుంది. కాని ఏది నిజమో ఏది బూటకమో నిర్ణయించేది ఎవరు? వాటికి కొలబద్దలేమిటి? ఇదే ప్రశ్న హైకోర్టు అడిగింది. మీరు చెప్పిందే సత్యమా? సత్యానికి ప్రభుత్వం గుత్తాధిపత్యం కలిగివుందా అని నిలదీశారు న్యాయమూర్తి గౌతం పటేల్. భిన్నాభిప్రాయాలు వస్తే వివరణ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. అంతేగాని నిజానిజాలను, భిన్న విధానాలు-విలువలను నిర్ధారించే అధికారం రాజ్యాంగం ఇవ్వడం లేదు. ఇప్పుడు ఎన్నికలు రాబోతున్నాయి. నచ్చని పార్టీల అభిప్రాయాలను అడ్డుకున్న ఉదాహరణలు గతంలో వున్నాయి. ఆ ప్రకటనలు సరైనవి కావని ఎవరైనా ఎడిటర్ నిర్ధారణ చేసి వాటిని ఆపితే మీ ఫ్యాక్ట్ కమిటీ ఆ నిర్ధారణను తోసిపుచ్చవచ్చు కదా. అప్పుడేమవుతుంది? అని జస్టిస్ పటేల్ ప్రశ్నించారు. చీమను చంపడానికి సుత్తిని తీసుకొస్తారా అని ఆయన వేసిన ప్రశ్న సహజంగానే పత్రికలలో ప్రముఖ స్థానమాక్రమించింది. విచారణకు హాజరైన మీడియా సంస్థల తరపు న్యాయవాది కూడా ఇది స్వేచ్ఛకు భంగకరమైన ఆలోచన అని గట్టిగా వాదించారు. ప్రభుత్వం తరపు న్యాయవాది సమర్థనకు తంటాలు పడ్డారు. సొలిసిటర్ జనరల్ కూడా పాల్గొనబోతున్నారు.

**గతంలో జరిగిందేమిటి?**

ఈ చర్చ ఇంత లోతుగా జరగడానికి బలమైన కారణాలున్నాయి. గతంలో నియమితమైన పిఐబి కమిటీ అనుభవం తీసుకుంటే చాలా దారుణంగా వుంది. అనేకసార్లు ఈ కమిటీ కొన్ని వార్తలు బూటకమని ప్రకటించింది. కాని దాని ప్రకటనలే అవాస్తవాలని తేలింది. 2020 డిసెంబరులో కేంద్ర నిఘా విభాగం (ఐ.బి) తరపున విడుదలైన నియామకాలకు సంబంధించిన అడ్వర్టయిజ్‌మెంట్ బూటకమని గొప్పగా ప్రకటించింది. తర్వాత చూస్తే అది అధికారికంగా ఇచ్చిందేనని తేలింది. పిఐబి తన ట్వీట్‌నే తొలగించుకోవాల్సి వచ్చింది. కరోనా సమయంలో ఆర్ణబ్ గోస్వామి వంటివారు వలస కార్మికులు తరలిపోతున్న ఫోటోను మసీదు బ్యాక్‌గ్రౌండ్‌తో ఇవ్వడం ఎంత కలవరం కలిగించిందో గుర్తుండే వుంటుంది. కరోనా కాలంలో ఢిల్లీలోని తబ్లిగీ జమాయత్ మర్కజ్ సంస్థలో ఏమి జరిగింది? ఈ విషయంలో అప్పట్లో ప్రధానితో సహా చేసిన వ్యాఖ్యలు, ప్రకటనలు ఎలా వున్నాయి? మతాల మధ్య చిచ్చు పెట్టడానికి తప్పుడు కథనాలు వదలడంపై చివరకు సుప్రీం కోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. హత్రాస్ ఘటనలోనూ బూటకపు చిత్రాలు వచ్చాయి. నిజమైన ఫోటోలు మార్ఫింగ్ ఫోటోలు పక్కపక్కనే చాలాసార్లు ప్రచురితమైనాయి (ఇలాంటి దారుణమైన అనుభవాలు తెలుగు రాష్ట్రాలలోనూ వున్నాయి. వాటిలోకి వెళితే ఎవరు, ఏమిటి అన్నది మరో వివాదమవుతుంది). విచిత్రమేమంటే పిఐబి ఏర్పాటు చేసిన కమిటీ పరివార్ ప్రచారాల జోలికి పోయిందే లేదు. హైకోర్టు అడిగినట్టు తాము చెప్పిందే సత్యమని, తమ తప్పులను విమర్శించేదంతా అసత్యమని పిఐబి ద్వారా కేంద్రం నియంత్రణ చేయడం అనుమతించరానిది. ఎన్నికల సమయంలో మరీ ప్రమాదం. ఈ కేసు విచారణ సరైన తీర్పుకు దారితీస్తుందని ఆశించాలి. కనుక డేటా రక్షణ అన్నా సత్యశోధన అన్నా జరిగేది మాత్రం స్వేచ్ఛకు ఎసరు పెట్టడమే. అందుకు వ్యతిరేకంగా పోరాడితేనే ప్రజాస్వామ్యం వ్యక్తిగత గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛ కాపాడుకోగలం.

# జీవించాలంటే ...

జీవితాలకేం ప్రయాణిస్తూనే ఉంటారు
ఒక్కోసారి సెకెన్ల ముల్లులా పరుగులు తీస్తారు
మరోసారి నిమిషాల ముల్లుతో పాటు
ఆచితూచి అడుగులు వేస్తూ
గంటల ముల్లుతో బద్ధకంగా
సోమరిగా కదులుతూ
కాలంతో పాటూ నడుస్తూనే ఉంటాయి
ఈ మనసే పరమదుర్మార్గపుది
జ్ఞాపకాల పుట్టని నిరంతరమూ తవ్వుతూ
జీవితం ముంగిట్లో ఆశలచెట్టు మొదల్నే
సారవంతం చేస్తున్నానంటుంది
కానీ, కాసిని చిరునవ్వు పువ్వుల్ని
ఎప్పుడో గానీ పెదాల మీద అలంకరించదు
జీవితంతో చేయి చేయి కలిపి
ఈ మనసు నడవకుండా
నడక దారంతా ముళ్ళు రాలుస్తూ
సాల్వడార్ కరిగిపోతున్న కాలం గురించి
కథలు కథలుగా చెప్పి
నిరుత్సాహపు పొరల్ని
కళ్ళ మీద పరిచి చెలమల్ని అద్దుతుంది !
ఎప్పుడో ఒకప్పుడు సమయం చూసి
ఈ దుర్మార్గపు మనసుని
ఒడుపుగా బంధించి
ఆలోచనల్ని ఎగిరిపోనీయకుండా
పిడికిట పట్టి మనసులో ఒంపి
పెంపుడు పిల్లిని చేసి మనవెనకే
తిప్పుతూ
పక్కదార్లు పట్టనీకుండా
జీవితంతో చేతులు కలిపి
నడవాల్సిందే
తప్పదు గాక తప్పదు !

**– శీలా సుభద్రాదేవి**



## ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూలై 16 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని,చిల్లకల్లు రోడ్,శుభమస్తు కళ్యాణ మండ పం నందు మిట్టగుడెం బజార్ కు చెందిన మీనిగే వెం కట సైదా బాబు కుమార్తెల పుష్పాలంకరణ,ఓణీల వేడుక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉద యభానుపాల్గొని వారి కుమార్తెలను ఆశీర్వదించారు

## రాష్ట్ర భవిష్యత్ జగన్నన్న తోనే సాధ్యం: జెడ్పిటిసీ జంపాని



కావలి జూలై 16( ప్రజాపాలన) :రాష్ట్ర భవిష్యత్తు జగన్మోహన్ రెడ్డి తోనే రెండవ సారి గెలిపంచుకోవలని జడ్పీటీసీ జంపాని రాఘవులు అన్నారు. జగన్నన్న సురక్ష కార్యక్రమం చెంచుగాని పాలెం లో సర్పంచ్ జంపాని జాలమ్మ అధ్యక్షత న జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్ ఆర్ ఓ , మాధవరెడ్డి ,ఏ ఎమ్ సి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ జడ్పీటీసీ జంపాని రాఘవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వాటిని కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుల మత పార్టీలకు అతీతంగా అందరికి సంక్షేమ ఫలాలు అందే విదంగా చూడాలని గ్రామ సచివాలయ సిబ్బంది, వాలెటర్స్ , కు పిలుపునిచ్చారని తెలిపారు. అందులో భాగంగా జగన్నన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు ఏమి అవసరమో అన్ని ధ్రువీకరణ పత్రాలు గ్రామ సచివాలయంలో వారం రోజుల్లో పూర్తి చేసి అర్హులైన వారికి అందిస్తారని వివరించారు. గతంలో మండల ఆఫీసు ల చుట్టూ తిరిగేవారని అలాటి పరిస్థితి ఉండకూడదు అని గ్రామ స్వరాజ్యం నిర్మించి సచివాలయ వ్యవస్థ ను నిర్మించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని హర్షం వ్యక్తం చేసారు.కావలి నియోజకవర్గ కి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దొరకడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్నా అదృష్టం అని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవలని .మంత్రిగా చూసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కనక దుర్గా భవాని, యూ ఓ పి ఆర్ డి మహేశ్వరి, రాష్ట్ర గౌడ్ సంఘ అధ్యక్షుడు నాయుడు రాంప్రసాద్, నన్నంగారి శ్రీనువాసులు,ఎమ్ పి టి సి శ్రీనువాసులు గౌడ్, ముక్కు సురేష్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన పొత్తూరి



నరసాపురం, జులై 16 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం నియోజవర్గంలో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రకు, మొగల్తూరు మండలంలో బహిరంగ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అభిమానులకు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు కృతజ్ఞతలు తెలిపారు. బస్సు యాత్ర సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నరసాపురం, వాతాడి ఉమా మహేశ్వరరావు, గుబ్బల నాగరాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, పాల రాంబాబు, శంకరపు వెంకటేశ్వర్లు, గుబ్బల కృష్ణ, గుబ్బల చిన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి అతివేగంగా వెలుతున్న టిప్పర్ ఢీ కోట్టడంతో ఒక్కరు మృతి



నూజివీడు, జూలై 16, ప్రజాపాలన ప్రతినిధి: మద్యం సేవించి అతివేగంగా వెళుతున్న టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని, ఆటోను ఢీకొట్టడంతో ఒకరి మృతి చెందగా ఒకరికి గాయాలైన సంఘటన నూజివీడు మండలం తుక్కులూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో జరిగింది. ఏలూరు కలెక్టరేట్ లో సీనియర్ అసిస్టెంట్ పనిచేయుచున్న గూడపల్లి సాయినాథ్(31) విధులు ముగించుకొని నూజివీడులోని తన గృహమునకు తిరిగి వస్తుండగా తుక్కులూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో మద్యం సేవించి అతివేగంగా హనుమాన్ జంక్షన్ వైపు వెళుతున్న టిప్పర్ లారీ ఢీ కొట్టడంతో మృతుని ఛాతికి బలమైన వస్తువు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందినాడు. అంతే కాకుండా ఆ లారీ ప్రక్కనే ఉన్న ఆటో ను కూడా ఢీ కొట్టడంతో డ్రైవరు కు గాయాలడవంతో నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ సంఘటన స్థలములో ఆపకుండా వెళ్ళడంతో స్థానికుల సహాయంతో తుక్కులూరు గ్రామంలో లారీ అపి డ్రైవరును పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## జూబ్లీయాన్ గురువులను సత్కరించడం గొప్ప విషయం:ఫాదర్ గుజ్జుల్ మైఖేల్



గుడివాడ : ఇటివల గురువుగా భాద్యతలు చేపట్టి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జూబ్లీయాన్ గురువులు ఫాదర్ మందపాటి లూయిస్‌రాజు, దాసి సురేష్, బొడ్డు ఆనందబాబులను కార్మేలమాత పండగ రోజు సత్కరించుకోవడం గొప్ప విషయమని మౌంట్ కార్మేలమాత(ఆర్‌సియం)దేవలయం విచారణ గురువు గుజ్జుల మైఖేల్ అన్నారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని ఆర్‌సియం చర్చిలో కార్మేల్‌మాత పండుగ సందర్భంగా జూబ్లియన్ గురువులు ప్రతేక పూజాబలిని సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ అధ్యక్షుడు ఏలేటి విలియంజోషి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శాంతి సమాదనాలు ఉండాలని కోరుతూ అను నిత్యం ప్రార్ధనలు చేస్తు, విశ్వాసులలో ప్రేమ, దయా, కరుణ ఉండి తోటివారకి సహాయం చేయాలని కోరుకునే గురువులను సత్కరించుకోవడం అభినందనీయమన్నారు. అనతరం జూబ్లీయన్ గురువులను దుశ్వాల, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహయ గురువు ఫాదర్ డి.జాన్‌హరిష్, కౌన్సిల్ సభ్యులు ఇంటి స్వామిదాసు, కారే శ్రీనివాసరావు, జీవరత్నం, రెబ్బా బాలరాజు, సింగవరపు జోషఫ్, ఉపదేశులు దార సబాష్టీన్, తోట క్రీసురాజు, ఆంతోని, స్వామిదాసు, సిష్టర్సు, మరియదళం సభ్యులు, యూత్ సుభ్యులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య ఆశయాల స్ఫూర్తితో ఉద్యమిస్తం



ఇబ్రహింపట్నం జూలై తేది 16 ప్రజాపాలన ప్రతినిధి :దొడ్డి కొమరయ్య వర్ధంతి ఈరోజు ఇబ్రహీంపట్నం లోని ప్రజ సంఘాల కార్యాలయంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ అధ్వర్యంలో జరిగింది. లిచేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గోరెంకల నర్సింహ్మా, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు విగ్నేష్, గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి అమీర్ పేట్ మల్లేష్‌లి అయినా చిత్ర పటానికి పూల మాలలు వేసి జోహర్లు అర్పించారు అనంతరం వారు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి అదే విధంగా స్థానిక జాగిర్దారులు,దేశ్ ముకులు,భూస్వాముల నుండి విముక్తి కోసం 1946 నుంచి 1948 వరకు తెలంగాణా సాయుధ పోరాటం జరిగిందని విసునూర్ దేశ్‌ముఖ్ రామచంద్రా రెడ్డి తల్లి జానకమ్మా దొరసాని. ఆమె కడికవెండిలో ప్రజల పట్ల అతి క్రూరంగా వ్యవహరించేదని మనషులను వెట్టిచాకిరి చేయించడంలో వడ్డీలు వసూలు చేయడంలో రకరకాల శిక్షలు, జరిమానాలు విధించడంలో పేరుగాంచిందన్నారు. వెట్టి చాకిరి కి దొపిడికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట జరుగుతున్న సమయంలో ఆంద్ర మహా సభ నాయకత్వం కడివెండి వెళ్లి ఆంధ్ర మహా సందేశాన్ని ప్రజలకు వినిపించారు. దీంతో గ్రామంలో సంఘం ఎర్పడింది. ఉత్సాహంగా యువతీ యువకులు ముందుకొచ్చారు. దిన దినంగా కడివెండిలో సంఘం బలంగా అయింది. వెట్టచాకిరిని నిర్మూలించారు. దొరలు, విసునూర్ ల ఆటలను అరికట్టారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననూ నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. దేశమంతటా స్వాతంత్ర్యోత్సవాలతో ప్రజలు ఆనందంతో గడుపుచుండగా నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారు.1946 జులై 4 న విసునూర్ నైజాం అల్లరి మూకలు రౌడీలతో 40 మంది వచ్చారు. ప్రజలంతా ఏకమై కర్రలు, బడిశెలు, గునపాలు అందుకుని విసునూర్, నిజాం, రజాకర్లను తరిమికొట్టారు. నైజాం అల్లరి మూకలు, విసునూర్ తుపాకి తూటాలకు నేలరాలిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. అయిన తెలంగాణ రైతాంగ సాయుధ విప్లవ పోరాటంలో చెరగని ముద్రవేసుకున్నాడని అతని మరణ వార్త ఆంధ్రమహాసభ కార్యకర్తలందరకీ తెగింపును పోరాట స్ఫూర్తిని పెంచిందని దేశ్‌ముఖ్, విసు నూర్ ఆగడాలన ఎదుర్కొని ప్రజలు తిరుగుబాటు చేసారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వృత్తిదారుల బ్రతుకులు మరుతయి అనుకుంటే ఎలాంటి మర్పు లేదని విమర్శించారు. గోర్లు బర్లు,చేపలు,ఇస్త్రీ పెట్టెలు కరెంటు ఉచితంగా ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటోందని కానీ పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలకు మాత్రం లక్షల కోట్ల రూపాయలు అప్పనంగా అప్పగిస్తున్నారని హెద్దేవ చేసారు. సేవ వృత్తులకు లక్ష రూపాయల ఉచితంగా ఇస్తున్నామని చెప్పుతున్నాదని దీంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల కోద్ది దరఖాస్తులు పెట్టుకున్నారని కానీ ఇచ్చేది మాత్రం ఉరికి ఒకటి రెండు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అలా కాకుండా దరఖాస్తు పెట్టుకున్న అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే వృత్తిదారులను ఐక్యం చేసి దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.వెంకటేష్,జె.దాస్,డి.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి శ్రీకారం



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 16 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజక వర్గం తుర్కయంజాల్ నుండి మహేశ్వరం నియోజకవర్గంలో నాదర్గుల్ వరకు 16 కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు విస్తరణ పనులకు తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, నియోజవర్గాన్ని ఎంతో మంచి అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తుర్క యంజల్ నుండి మొదలుకొని మహేశ్వరం నియోజకవర్గంలో నాదర్గుల్ వరకు 16 కోట్ల వ్యయం తో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసస్తూ, నియోజకవర్గంలోనే ప్రథమ స్థానంగా నిలిస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్ రెడ్డిఅన్నారు. దేశ రాజకీయ పార్టీలలోనే అగ్రగామిగా నిలుస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, కళ్యాణ్ నాయక్, నారని కవిత శేఖర్, కీర్తనరెడ్డి, భాగ్యమ్మ ధనరాజ్, రవీందర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, జ్యోతి జంగయ్య, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, డిసిసిబి వైఫ్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, రంగారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పోరెడ్డి నరసింహారెడ్డి, కాకుమాను మరియమ్మ చిన్నయ్య,చెక్క సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల నిరవధిక సమ్మెకు బిసి సంక్షేమ సంఘం మద్దతు



శంకరపట్నం జూలై 15 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో పది రోజులుగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికుల నిరవధిక సమ్మెకు శనివారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ కాల్వ మధు బాబు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ తాడిచెర్ల రమేష్, మానకొండూరు, మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్, శంకరపట్నం మండల ఉపాధ్యక్షుడు పావురాల శ్రీనివాస్, ఊకంటి రాజేంద్రప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సన్నాహక సమావేశం



శంకరపట్నం జూలై 15 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీల నియామకం చేపడుతున్న సందర్భంగా శంకరపట్నం మండల కమిటీని త్వరలో నియమించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆసరాగా నిలిచిన అందరివాడు పైడిపల్లి కిషోర్ కుమార్




బోనకల్ జూలై 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని కలకోట గ్రామంలో నిరుపేద విద్యార్థి చిన్న వయసులో తండ్రిని కోల్పోయాడు. కష్ట నష్టాల్లో కష్టపడి చదువుకుంటున్న పేద విద్యార్థి బలుగూరి బుచ్చిబాబు (లేటు) కుమారుడు బలుగూరి సుధీర్ కు ఇటీవల కేంద్రీయ నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ హియరింగ్ ఇనిస్యూట్ హైదరాబాదులో (ఎన్ ఐ హెచ్ హెచ్) లో సీటు రాగా పేద కుటుంబం అయినందున ఆర్థిక స్తోమత లేక వెనకడుగు వేసే క్రమంలో ఎంతోమంది పేద విద్యార్థులకు గత 40 సం లుగా చదువులకు సహకరిస్తూ తన మంచితనాన్ని చాటుతున్న పైడిపల్లి కిషోర్ కుమార్ ముందుకు వచ్చి తన చదువుకు రెండు సంవత్సరాలకు సరిపడ అయ్యే ఖర్చును భరించడానికి స్పందించారు. ముందుగా ఈ సంవత్సరం ఫీజును శనివారం కలకోట పాస్టర్ రామారావు సమక్షలో అందించడం జరిగినది.ఎంతోమంది పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తున్న అందరివాడు పేదల పెన్నిధి పైడిపల్లి కిషోర్ కుమార్ ను గ్రామస్తులు,గ్రామ పెద్దలు నియోజకవర్గంలో ఉన్న ఎంతోమంది రాజకీయ ప్రముఖులు అభినందించారు. అనంతరం ఈ సహకారాన్ని అందించినందుకు పాస్టర్ సుంకర రామారావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు.

## బంచరాయి భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



బోనకల్ జూలై 16 ప్రజా పాలన ప్రతినిధి:ఎన్నో ఏళ్లుగా గిరిజనులు ,దళితులు సాగు చేసుకుంటున్న బంచరాయి భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలను ఇవ్వాలని కోరుతూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఆది వారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు పంతు మాట్లాడుతూ బంచరాయి భూములు సాగు చేసుకుంటున్న గిరిజన ,దళితులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలను ఇవ్వాలని, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు వారికి అందేలా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు లావూరి వెంకటేశ్వర్లు, బానోతు మాన్య నాయక్, బాణోతు.సరిరాములు , బాణోతు సాధు , బాణోతు.వీరమ్మ,, బాణోతు.వరాలి,ధరావతు.రాములు, దరావతు.అచ్చమ్మ, గుగ్గులోతు లక్ష్మి, బాణోతుమంగ , ధస్మ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, జూలై16 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ పండుగలో ఒకటైన బోనాల పండుగను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లో అంగరంగ వైభోగంగా ఘనంగా నిర్వహించారు. 25వ డివిజన్ లోని క్రాంతికాలనీ పోచమ్మ,అంకాలమ్మ అమ్మవారి దేవాలయంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శించుకోని బోనం,నైవేద్యం,ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పోచమ్మ గుడి నిర్మాణ దాత,మాజీ సర్పంచ్ కుతాడి నర్సింహా ను కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి శాలువతో సన్మానించారు.అదేవిధంగా కార్పొరేటర్ దంపతులను క్రాంతి కాలనీ వాసులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ అధ్వర్యంలో సద్దుల సమావేశం



మధిర రూరల్ జూలై 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుమధిర ట్యాంక్ బండ్ పై కట్టమైసమ్మ గుడి వద్దకు కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన బీజేపీ శ్రేణులు నియోజకవర్గం లో వివిధ మండలాల నుండి వచ్చిన బీజేపీ నాయకులు,కార్యకర్తలుసంస్థగత విషయాలు, బూత్ కమిటీల నిర్మాణం, ప్రజా సమస్యలపై పోరాటం గూర్చి సమావేశంలో చేర్చించటం జరిగింది,అనంతరం ఆటపాటలతో,గడిపిన బీజేపీ కుటుంబ సభ్యులు ఎవరికీ వాళ్ళు తెచ్చుకున్న భోజనాలను అందరు కలసి తిని, సమావేశం ముగించటం జరిగింది, ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్, లిఏలూరి నాగేశ్వరరావులి, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి, లిపెరుమాళ్ళపల్లి విజయరాజులి, బీజేపీ జిల్లా కార్యదర్శి, లిచిలువేరు సాంబశివరావులి, అధికారప్రతినిధి, లిరామిశెట్టి నాగేశ్వరరావులి, పట్టణ వివిధ మండల అధ్యక్షులు,లిపాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, ఆలస్యం వరప్రసాద్లి,జిల్లా కార్యవర్గ సభ్యులు, లికుంచం కృష్ణారావు, కొనా నరసింహారావులి,సీనియర్ జిల్లా నాయకులు, లిమర్శకట్ల స్వర్ణకర్, బత్తిని నాగభూషణరావులి,దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, లిదేవరకొండ కోటేశ్వరరావులి, అధికారప్రతినిధి, లికనపర్తి ప్రకాష్లి,మండల ఉపాధ్యక్షులు, లిపెరుమాళ్ళపల్లి మోహనరావు, బత్తిన శ్రీనివాసరావులి,ప్రధాన కార్యదర్శి, లిబియ్యవరపు రామకృష్ణలి, యువమోర్చ అధ్యక్షులు లికుక్కల రాము,రవి చంద్,మేడిద రమేష్, శ్యామ్, శ్రీకాంత్ శేఖర్ రామకృష్ణ,మహిళలుకుటుంబ సభ్యులులి, వివిధ మండలాల్ల నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు,

## చిన్నారిని ఆశీర్వదించిన ప్రముఖ వైద్యులు డా.కోట రాంబాబు



మధిర జూలై 16 ప్రజాపాలన ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా: గంపలగూడెం మండలం కొణిజర్ల లోని పద్మావతి గార్డెన్స్ నందు జరుగుతున్న సాయి ఫ్లెక్స్ ఓనర్ వంగూరి గోపి కుమారుడు పుట్టెంట్రుకలు వేడుకకు ప్రముఖ వైద్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లిడా.కోట రాంబాబు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, రంగా హనుమంత్ రావు, యన్నం కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కటికల సీతరామి రెడ్డి, దారా బాలరాజు, కర్నాటి రామారావు, యర్రగుంట రమేష్, టీ వీ రెడ్డి, చావలి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ ను సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు




ఇబ్రహీంపట్నం జూలై తేదీ 16 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా యాచారం మండలం పరిధిలో ఉన్న నందివనపర్తి ఎస్సీ బాలుర సాంఘిక, సంక్షేమ హాస్టళ్లను సందర్శించి,విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్షులు కంబాలపల్లి విప్లవ్ కుమార్,సాయి, యోగేంధర్, సాయికుమార్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేటలో బోనాల సంబరాలు



హైదరాబాద్ 16 జూలై ప్రజాపాలన: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో బోనాల పండగ ఒకటి. తెలంగాణ రాష్ట్ర పండగ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయించింది. బోనాల పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని ప్రస్తుతం సూచించింది. ఆదివారం బోనాల హడావిడి అంతా ఇంతా లేదు. నగరంలో ఏ గల్లి వాడలో చూసిన బోనాల సందడే సందడి. వాడవాడలా అమ్మ వారి ఆలయాలు అలంకరణ లతో విద్యుత్ దీపాలతో వెలిగిపోయాయి. పోతరాజుల విన్యాసాలు డప్పు వాయిద్యాలు డిజేలు నగరం అంతటా బోనాల పండుగ వాతావరణం. ఆదివారం నాడు అందరు బోనాలు చేసి అమ్మవారికి సమర్పించారు. తార్నాక లాలాపేట విజయ డెయిరీ ఆవరణలో గల అమ్మవారికి బోనం సమర్పించిన అంబేడ్కర్ టివి డైరెక్టర్ ఉషశ్రీ తాల్క.ఈ సందర్భంగా అందరికీ ఆశాడ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దయానంద్ కు బ్రహ్మరథం పట్టిన అన్నారుగూడెం కాంగ్రెస్ శ్రేణులు..



తల్లాడ, జులై 16 (ప్రజాపాలన న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. స్థానిక సర్పంచ్ మారెళ్ళ మమత, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు దంపతుల స్వగృహం వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ అన్నారుగూడెం పురవీధుల్లో కలియ తిరిగారు. కోలాటం, నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ కార్యకర్తలు జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్ అంటూ హోరెత్తిన నినాదాలు చేశారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుసుకొనిపోయి కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్డే రామారావు, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, పొన్నం కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, దుగ్గినేని గోపయ్య, గోగుల రాఘవ, సూదా నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి తొలి బోనం సమర్పించిన కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు





మేడిపల్లి, జూలై 16(ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రామంతాపూర్ మెయిన్ రోడ్ లో నెలకొన్న శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు తొలి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా రామంతాపూర్లో ఉన్న పలు దేవాలయాలు నెహ్రూ నగర్ లో బద్ది పోచమ్మ దేవాలయం, మరియు నల్ల పోచమ్మ దేవాలయం, బాలకృష్ణ నగర్ లోని భూ లక్ష్మమ్మ దేవాలయం, మరియు మైసమ్మ దేవాలయం, సాయి కృష్ణ నగర్ కట్ట మైసమ్మ దేవాలయం, కామాక్షి పురం లోని కామాక్షి అమ్మవారు, ఇంద్ర నగర్ లోని రెండు గుళ్ళ దేవాలయం, చిన్న చెరువు కట్ట మైసమ్మ దేవాలయం, రామ్ శంకర్ నగర్ రక్త మైసమ్మ దేవాలయం , సత్య నగర్ లో ఉన్న మహంకాళి దేవాలయం, ఓల్డ్ రామంతపూర్ లో ఉన్న మహంకాళి దేవాలయం, చిన్న చెరువు కట్ట దగ్గర ఉన్న గంగమ్మ దేవాలయం, వెలుగు గుట్ట ఉన్న మైసమ్మ దేవాలయం మరియు రాజేంద్రనగర్ లో ఉన్న మైసమ్మ అమ్మవారు ఆలయాలకు వెళ్లి కార్పొరేటర్ దర్శనం చేసుకున్నారు. కార్పొరేటర్ తో పాటు అల్లాడి నిరంజన్ గౌడ్, నారాయణ దాస్, పడిగం నాగేష్, కుమ్మరి స్వామి, శ్రీకాంత్, కంటే శ్యామ్, కల్కికల లింగం, రవి, పలువుల అంజయ్య. తదితరులు పాల్గొనడం జరిగింది .

## గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు



బోనకల్, జూలై 16 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని రావినూతల గ్రామంలో రైతు వేదిక నందు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆదివారం సీజనల్ వ్యాధుల మీద అవగాహన పై మండల అధ్యక్షుడు యంగల గౌతం అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మండలంలోని గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్ఎంపీ డబ్ల్యూ టీ ఏస్ రాష్ట్ర కన్వీనర్ రుద్రగాని ఆంజనేయులు,జిల్లా అధ్యక్షుడు బొమ్మినేని కొండలరావు, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఐఎంఏ వాళ్లు ఎచ్ఆర్డిఏ వాళ్ళు ఆర్ఎంపీలకు శిక్షణ ఇయ్యారాదన్న వ్యాఖ్యలు సమంజసం కాదని ,ఎన్నో సంవత్సరాల నుంచి ఈ వృత్తిలో కొనసాగుతున్నామని,మా భృతిని తీసివేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వం ఆర్ఎంపీ లకు ట్రైనింగ్ ఇచ్చే పరిస్థితి లేదని,428 జీవో ప్రకారం ఆర్ఎంపీ వైద్యులు సూది వేయవద్దని,దూది,కట్టు గుడ్డ మాత్రమే ఉండాలని ప్రభుత్వం చెప్తుందని, ఆర్ఎంపీ వైద్యులకు ఇది ఆమోదం కాదని ఈ జీవోని సవరించి శిక్షణ ప్రారంభించాలని అన్నారు.దళిత బందు,బి.సి బందు లాంటి సంక్షేమ పథకాలు ఇవ్వాలని, ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో పని చేస్తున్న ఆర్ఎంపీ లను ప్రభుత్వ కార్యక్రమాలలో ఉపయోగించుకోవాలని, 50స"లు దాటిన ఆర్ఎంపీ వైద్యులకు నెల కు 5వేలు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జె డి మూర్తి, షేక్ హసన్,ఎస్ వి రామారావు.ప్రచార కార్యదర్శి గండారపు రామారావు,గోపి, ఖాసిం, షేక్ పెంటు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాణపు బాలకోటి మృతదేహానికి నివాళు లర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



బోనకల్ జులై 16 ప్రజాపాలన ప్రతినిది: మండల పరిధిలోని గోవిందపురం (ఎల్)గ్రామం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డాణపు బాల కోటి (70)సం ఆదివారం స్వర్గస్తులయ్యారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.వారి భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లంకొండ అప్పయ్య స్మారక స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీమియర్ నాయకులు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లాపార్లమెంటరీ అధ్యక్షులు మధిర నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధం, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ బోనకల్ మండల కన్వీనర్ రావూట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు మైనేని రవికుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మామిళ్ళనర్సింహారావు, మాజీ సర్పంచ్ కల్యాణపు వెంకటేశ్వరరావు, మామిళ్ళ . కోటేశ్వరరావు, మామిళ్ళ వెంకట్నారాయణ, వివిధ పార్టీ నాయకులు కల్యాణపు నాగేశ్వరరావు,సర్పంచ్ ఉమ్మినేని బాబు, తమ్మారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంక్షేమసంఘం అభ్యర్థిగా నారపోగు దీప్తి..

### డీఎస్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంబాబు..




తల్లాడ, జులై 16 (ప్రజాపాలన న్యూస్): దళిత సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా నారపోగు దీప్తిని ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు ప్రకటించారు. ఆదివారం తల్లాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితులు, బీసీలు, మైనార్టీలు, అగ్రకుల పేదలకు సరైన ఫలాలు అందడం లేదన్నారు. దళితులతో పాటు బీసీ మైనార్టీ వర్గాలు, రాజ్యాంగం దిశగా ప్రయాణించాలని సూచించారు. తమ సంక్షేమ సంఘం నుండి రాష్ట్రవ్యాప్తంగా 16 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాల్లో బరిలో పోటీ జరుగుతుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెబుతున్న ప్రభుత్వం వాటిని అందించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రస్తుతం వర్షాకాలం వస్తే ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్నారన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాక నిరుద్యోగ భృతి లేక రైతులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. తమ సంఘంతో పాటు ఉమ్మడి జేఏసీ అభ్యర్థిగా నారపోగు దీప్తిని బరిలో ఉంచుతామన్నారు..

**గెలిపిస్తే స్వచ్ఛమైన పాలన అందిస్తా.. :నారపోగు దీప్తి**

లిసత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తనను గెలిపిస్తే స్వచ్ఛమైన పాలన అందిస్తాన ని అభ్యర్థి నారపోగు దీప్తి అన్నారు. ఇప్పటికే తాను తల్లాడ మండలంలో పలు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. వర్షం వస్తే ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం్నారు. తనను గెలిపిస్తే సేవకురాలుగా పనిచేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొలికపోగు ధర్మరాజు, తుంగా రామకృష్ణ, దాసరి శ్రీను, కంటే కేశవా తదితరులు పాల్గొన్నారు.

## ఊరపోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కార్పొరేటర్

మేడిపల్లి, జూలై16 (ప్రజాపాలన ప్రతినిధి): ఆషాడ మాస బోనాల





పండుగను పురస్కరిం చుకుని రామంతాపూర్ గోకలే నగర్లోని ఊరపోచమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉ పాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ సెక్రటరీ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊరపోచమ్మ దేవాలయం చైర్మన్ కక్కిరేణి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వెదురుసాగుకు భారీ ప్రోత్సాహకాలు..

## ప్రభుత్వ భూముల్లో సాగుకు 100 శాతం సబ్సిడీ




అమరావతి, : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలవుతున్న బాంబూ (వెదురు) మిషన్ అమలు వేగవంతమవుతోంది. అటవీ ప్రాంతాల్లో పెంపకానికే పరిమితమైన వెదురు సాగును సాధారణ వంటలు పండే గ్రామాలకూ, మైదాన ప్రాంతాలకు కూడా విస్తరింపచేసే లక్ష్యంతో ప్రభుత్వం మూడేళ్ళ ప్రణాళికను అమలు చేస్తోంది. 2022–23లో లో 500 హెక్టార్లలో కొత్తగా వెదురు సాగు చేపట్టాలని నిర్ణయించి అమలు చేయగా 2023–24లో 1500 హెక్టారక్లు, 2024–25లో మూడు వేల హెక్టార్లలో కొత్తగా సాగును విస్తరింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేవలం సాగు విస్తరణ కోసం చేపట్టే చర్యల అమలుకు రూ. 10 కోట్లతో ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ రూపొందించగా రైతులకు రాయితీలు, సబ్సిడీలు అందించి ప్రోత్సహించేందుకు రూ 1184 కోట్లతో బాంబూ మిషన్ ను ఏర్పాటు చేశారు. దీనిలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు రూ 710 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 40 శాతం నిధులు రూ. 473 కోట్లను కేటాయించారు. అటవీ ప్రాంతంతోపాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూములు, ప్రైవేటు భూములు, కాల్వలు, చెరువులు, రిజర్వాయర్లకు సంబంధించిన గట్లపై కూడా పెద్దఎత్తున వెదురు సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించేయాలని నేషనల్ బాంబూ మిషన్ రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గానిర్దేశం చేస్తోంది. దీనిలో భాగంగా సాగు విస్తరణ, ప్రోత్సాహకాలు, అవకాశాలను మరింత పెంపుదల చేసేందుకు వీలుగా ఇంతకాలం అటవీ శాఖ పరిధిలో ఉన్న వెదురుసాగును ప్రభుత్వం ఉద్యానశాఖలో విలీనం చేయటమే కాకుండా యాక్షన్ ప్లాన్ అమలుకు రాష్ట్ర స్థాయి కమిటీని కూడా నియమించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీలో ఏపీ వ్యవసాయ మిషన్ చైర్మన్, వ్యవసాయ, ఉద్యానశాఖ కమిషనర్లతో పాటు అటవీ, పర్యావరణ, పరిశ్రమ శాఖల కార్యదర్శులు వైస్ చైర్మన్లుగా వ్యవహరిస్తున్నారు. వెదురుసాగు చేపట్టే రైతులందరూ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. జిల్లా స్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణలో బ్యాంబూ డెవలప్మెంట్ ఏజెన్సీ (బీడీఏ)ని కూడా ఏర్పాటు చేశారు. ప్రతి వెదురు మొక్కకు మూడేళ్ళకు రూ. 240 ఖర్చవుతుందని అంచనా. మొక్క నాటిన తొలి ఏడాది 50 శాతం, రెండో ఏడాది 30 శాతం, మూడో ఏడాది 20 శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వభూముల్లో చేపట్టే సాగుకు నూటికి నూరు శాతం సబ్సిడీ అందనుంది. ఆక్వా చెరువులతో పాటు పండ్ల తోటలు, ఇతర పొలాలకు కంచెలు ఏర్పాటు చేసిన చోట వాటి చుట్టూతా వెదురు సాగు చేపట్టినా ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందుతుంది. వెదురు మొక్కలు, పెంపకం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే నర్సరీలకు కూడా 40 శాతం సబ్సిడీ అందివ్వాలని కమిటీ నిర్ణయించింది. రూ. 7.5 లక్షలతో ఏర్పాటు చేసే వాటిని చిన్న నర్సరీలుగా, రూ. 15 లక్షల పెట్టుబడి వ్యయంతో కూడిన వాటిని పెద్ద నర్సరీలుగా భావించి 40 శాతం సబ్సిడీ ఇచ్చేందుకు నిర్ణయించారు. ఒక్కసారి వెదురు మొక్కను నాటి సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే 70 ఏళ్ల వరకు దిగుబడి వస్తుంది.. 50 నుంచి 60 అడుగుల ఎత్తు వరకు మొక్క పెరుగుతుంది. మొక్క నాటిన నాలుగో ఏడాది నుంచే ప్రతి సంవత్సరం 25 నుంచి 30 టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. మార్కెట్‌లో వెదురుకు మంచి డిమాండ్ ఏర్పడింది.. నిర్మాణ రంగంతో పాటు కాగితపు పరిశ్రమ, అగరబత్తీల తయారీ, ఫర్నిచర్, హేండీ క్రాఫ్ట్, ఫైబర్ తయారీలో వెదురు వినియోగం అధికమవుతోంది.. తొలి ఏడాది సుమారు రూ 60 వేలు, ఆ తరువాత ఏటా సుమారు రూ. 10 వేలు పెట్టుబడి పెట్టి వెదురుసాగు చేపడితే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందటంతో పాటు మంచి లాభాలు వచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి

## ఎస్సీ వసతి గృహాన్ని పరిశీలించిన ఎంపిడీవో

ఏలూరు: వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని పెదవేగి ఎం పి డి ఓ గంజి రాజ్ మనోజ్ అన్నారు. బాగా చదువుకుని పాఠశాలకు, వసతి గృహానికి, తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి కూచింపూడి సాంఘీక సంక్షేమ ఎస్ సి బాలుర వసతి గృహాన్ని ఆకస్మికం గా పరిశీలించారు. కొద్దిసేపు వసతి గృహ విద్యార్థులకు ట్యూటర్ గా అవతారమెత్తారు. విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, వారిలో దాగి ఉన్న నైపుణ్యత తెలుకునేందుకు, విద్యార్థుల ఆలోచనా విధానాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వె ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు వసతి గృహాన్ని పరిశీలించినట్టు ఎం పి డి ఓ రాజ్ మనోజ్ తెలిపారు. వసతి గృహం లో విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అందిస్తున్నారా అని వసతి గృహ వార్డెన్ ని అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం రాత్రి వసతి గృహం లో ఉన్న విద్యార్థుల తో కలిసి డిన్నర్ లో పాల్గొని వంటకాలను రుచి చూసారు. భోజనానంతరం విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. వారి సమస్యలడిగి తెలుసుకున్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో రోజువారీ విద్యార్థులకు అందించే అల్పాహారం పై ఆరా తీశారు. వసతి గృహం లో ఎంతమంది విద్యార్థులు ఉంటున్నారు. వారందరికీ సరిపడా టాయిలెట్స్. బాత్ రూమ్ లు సక్రమం గా ఉన్నాయా అని నేరుగా పరిశీలించారు. వసతి గృహం లో విద్యార్థులు పడుకోనే రూమ్ లను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే దుప్పట్లు. రగ్గులు. జంఖానాలు. బుక్స్ భద్రపరచుకోవడానికి ట్రంక్ పెట్టెలు, కాస్మోటిక్స్ వంటివి సక్రమం గా అందుతున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# మూడు రాజధానుల కథ కంచికేనా..?

విజయవాడ, జూలై 16:ఇక మూడు రాజధానుల ముచ్చట మూలకు చేరినట్లేనా..? ఈ ప్రభుత్వ కాలపరిమితి ముగిసేలోగా జరిగే పనైతే కాదు. రాజధాని కేసును డిసెంబర్ కు వాయిదా వేయడంతో ఈ విషయం రఫాఢీ అయిపోయింది. రాష్ట్రానికి సంబంధించి చాలా కీలకమైన ఆ పరిణామం అతి మామూలుగా ముగిసింది. సుప్రీంకోర్టులో రోజూ జరిగే వేలాది కేసుల్లో ఒకటిలాగా దాన్ని వాయిదా వేశారు. ఇందులో పార్టీలైన రాష్ట్ర ప్రభుత్వం కానీ.. దాని అపోనెంట్స్ కానీ ఎవరూ కూడా పెద్దగా స్పందించలేదు. ఊహించిందే లే అన్నట్లుగా కథ ముగిసింది. బహుశా రెండు పార్టీలూ కోరుకుంది ఇదే అనుకుంటా..! 2015 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించి నోటిపై చేసింది. ల్యాండ్ పూలింగ్ విధానంలో భూమిని సేకరించి పనులు మొదలుపెట్టింది. ఈ లోగా ప్రభుత్వం మారిపోయింది. రాజధానిపై కొత్త ప్రభుత్వం తీరూ మారింది. మూడేళ్ల కిందట మూడు రాజధానుల ప్రస్తావనతో అగ్గి రాజేసింది.. జగన్ ప్రభుత్వం. ప్రతిపక్షంలో ఉంటూ రాజధానిగా విజయవాడ ప్రాంతానికి మద్దతిచ్చి.. అంతకు ముందు ఎన్నికల సభల్లో రాజధాని ఎలా ఉండాలో ఎంతుండాలో సెలవిచ్చిన జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక మూడురాజధానుల రాగం అందుకున్నారు. 'అధికార వికేంద్రీకరణ' పేరుతో మూడు రాజధానులు చేస్తున్నామని ప్రభుత్వం 2020లో అసెంబ్లీలో ప్రకటించింది. అప్పటికే ఉన్న సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేస్తూ.. అమరావతి, విశాఖ, కర్నూలు కేంద్రాలుగా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నామని మరో బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. అధికార వికేంద్రీకరణ చట్టంపై తమ మాట నెగ్గడం లేదని అప్పట్లో శాసనమండలిని రద్దు చేస్తూ తీర్మానం కూడా చేశారు. తిరుగులేని మెజార్టీ ఉన్న తమకు జరగంది లేదని.. అనుకుంటే రాజధాని మారిపోవాలన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరించింది. కానీ ఇది ఎంత సంక్లిష్టమో తర్వాత తెలిసొచ్చింది. ఈ మధ్య కాలంలో మండలి రద్దు విషయాన్ని పక్కన పెట్టడం.. ఆ రెండు చట్టాలను మళ్లీ వెనక్కు తీసుకోవడం.. మూడు రాజధానులు విషయంలోనూ అనేక పిల్లిమెగ్గలు వేయడం కూడా జరిగాయి. ముందు మూడు రాజధానులు అని.. ఆ తర్వాత విశాఖనే ఏకైక రాజధాని




అని చెప్పారు. త్వరలోనే విశాఖకు అని ప్రకటనలు తరచుగా వచ్చేశాయి. సుప్రీం కోర్టులో కేసు ఉండగానే.. నేడో రేపో విశాఖకు అన్నట్లుగా మంత్రుల దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకూ ప్రతి ఒక్కరూ ప్రకటించేవారు. తాజాగా రాజధాని షిఫ్టింగ్ డెడ్ లైన్ సెప్టెంబర్. ఇప్పటికే అనేక సార్లు ఇది వాయిదా పడినందున ఈసారైనా జరుగుతుందో లేదో తెలీదు. ఈ విషయాన్ని పక్కన పెడితే మూడు రాజధానులు అనే ప్రతిపాదన ఎలా డైల్యూట్ అవుతూ వచ్చిందో చూద్దాం. ముందు మూడు రాజధానులు అన్నారు. ఆ తర్వాత దానిని క్రమక్రమంగా ప్రభుత్వమే నిర్వీర్యం చేస్తూ వచ్చింది. ఫైనల్ గా విశాఖనే ఫిక్స్ అనే పరిస్థితికి వచ్చారు. ప్రభుత్వం మూడు రాజధానుల నుంచి వెనక్కు మళ్లడం వెనుక అనేక న్యాయపరమైన , చట్టపరమైన చిక్కులున్నట్లు ఈ మూడేళ్లలో ప్రభుత్వ పెద్దలకు బాగానే అర్థం అయింది. ప్రభుత్వం చెబుతున్న తరహాలో న్యాయ రాజధాని అంటే హైకోర్టు బెంచ్ లేదా పూర్తి కోర్టు ఏర్పాటు చేయాలన్నా సుప్రీంకోర్టు అనుమతి ఉండాలి. ఒకసారి రాష్ట్రపతి నోటిఫికేషన్ ఇచ్చాక అది తిరుగులేని శాసనం. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతిలోనే అని నోటిపై చేశారు. దానిని మార్చడం అంత సులభం కాదు అని కూడా గుర్తించకుండా.. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని.. అదేదో రాష్ట్ర ప్రభుత్వం చేతులో ఉన్నట్లుగా జగన్ ప్రకటన చేశారు. అదెంత క్లిష్టమైన విషయం అంటే.. అమరావతిపై హైకోర్టులో విచారణ సందర్భంగా హైకోర్టును అమరావతిలో ఉంచుతున్నట్లుగా ప్రభుత్వం అఫిడవిట్ లో ప్రస్తావించాల్సి వచ్చింది. ప్రభుత్వం తీసుకొచ్చిన రెండు బిల్లులు మండలిలో ఆమోదం పొందకపోవడంతో దానికి వాలిడిటీ ఉందో లేదో తెలీక ముందే.. ఈ బిల్లులను వెనక్కు తీసుకున్నారు. ఈలోగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ రెండు బిల్లలను కొట్టేసి.. అమరావతిని అభివృద్ధి చేయాలని స్పష్టంగా చెప్పింది. ప్రభుత్వం కేసను సుప్రీంకోర్టుకు తీసుకెళ్లింది. మొదట్లో రాజధాని విషయంలో పూర్తి నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే అని చెప్పిన కేంద్ర ప్రభుత్వం .. తర్వాత తన వాదన మార్చుకుంది. రాజధాని విషయమై ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2014లోని సెక్షన్ 5, 6 ని ప్రస్తావించింది. శివరామకృష్ణన్ కమిటీ ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. . అమరావతి నిర్మాణానికి తాము నిధులు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసింది. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ.. పార్టీ పరంగా తమ మద్దతు అమరావతికే అని స్పష్టంగా ప్రకటించింది. అసలు పునర్వ్యవస్థీకరణ చట్టంలో మూడు రాజధానులు అనే ప్రస్తావన లేదని.. ఏ కేపిటల్ అనే పదబంధం మాత్రమే ఉన్నందున రాజధాని అంటే కేవలం ఒకటే అవుతుందన్న వాదన కూడా ఉంది. ఇవన్నీ గుర్తించిన తర్వాతే .. ప్రభుత్వం కూడా న్యాయ రాజధాని ఊసెత్తడం మానేసి.. విశాఖనే రాజధాని అని చెప్పడం మొదలుపెట్టింది. ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన మూడు రాజాధానులు అన్నది "మిస్ కమ్యూనికేషన్" అన్నట్లుగా తేల్చేశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి కూడా విశాఖనే కేపిటల్ అన్నట్లుగా మాట్లాడుతున్నారు కానీ మూడు రాజధానులు అన్న మాటను మచ్చుకైనా తేవడం లేదు. ఇవన్నీ ఇలా ఉన్నా కూడా విశాఖకు షిఫ్ట్ అయిపోయి.. తాము అనుకున్నది సాధించామని చెప్పడానికి ప్రభుత్వం చాన్నాళ్లుగా ప్రయత్నిస్తోంది. కానీ అది కూడా జరగడం లేదు. విశాఖ ముహూర్తం ఇప్పటికే మూడు సార్లు వాయాదా పడింది. ఇంగ్లీషు సంవత్సరం, తెలుగు సంవత్సరాలు కూడా మారిపోయాయి. తాజా ప్రకటన ప్రకారం సెప్టెంబరుకు షిఫ్టింగు. కానీ రుషికొండలో నిర్మాణాలు పూర్తి కాకుండా అక్కడకు వెళ్లే పరిస్థితి లేదు. మూడు రాజధానులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్న అమరావతి రైతులు ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటించాలని లేకపోతే యథాతథ స్థితిని కొనసాగించాలని కోరుతున్నారు. కోర్టు కేసులు.. ఇతర వ్యవహారాలతో మూడేళ్లు కాలహరణం జరగడంతో సుప్రీంకోర్టులో కేసులో జాప్యం జరిగితే.. తర్వాత ప్రభుత్వం మారి తమకు న్యాయం జరుగుతుందన్నది అమరావతి మద్దతుదారుల ఆకాంక్ష. అయితే మొదట్లో ఈ విషయంలో దూకుడుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కూడా తన తీరు మార్చుకుంది. అమరావతి కేసు హైకోర్టు, సుప్రీంకోర్టులో వెకేషన్ బెంచ్ కు వెళ్లినప్పుడు.. ప్రభుత్వం వాదనలు చూస్తే.. అలాగే అనిపించింది. అప్పట్లో ప్రభుత్వ లాయర్లే.. తమకు సమయం కావాలని.. రెండు మూడు నెలలు వాయిదా వేయమని కోరారు. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంపై వీళ్ల స్పందన చూస్తే.. అంతా కోరుకున్నది ఇదేనా అనిపిస్తోంది.

# ఏపీలో సంచలనంగా మారిన ఉపాధ్యాయుడి హత్య..

### కీలక విషయాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ





అమరావతి : రాజకీయంగా, ఆర్థికంగా అడ్డువస్తున్నాడనే కక్షతోనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఏగిరెడ్డి కృష్ణను ప్రత్యర్థులు దారుణంగా చంపారని విజయనగరం జిల్లా ఎస్పీ దీపిక ఆదివారం వెల్లడించారు. గ్రామంలో ఆదిపత్యపోరు కూడా మరో కారణమని ఆమె స్పష్టం చేశారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు వెంకటనాయుడుతో పాటు రామస్వామి, గణపతి, మోహన్‌ను అరెస్టు చేసినట్లు వివరించారు. హత్యకు ముందు రెక్కీ నిర్వహించారని ఆమె తెలిపారు. శనివారం ఉదయం ఉపాధ్యాయుడు కృష్ణ బైక్‌పై పాఠశాలకు వెళ్తుండగా వెంటపడి బొలెరో వాహనంతో ఢీ కొట్టారు. అనంతరం రాడ్‌తో దారుణంగా కొట్టి చంపివేశారని ఎస్పీ పేర్కొన్నారు. గతంలో వెంకటనాయుడు కుటుంబీకులు సుమారు రూ. 2 కోట్లు అప్పు చేసి తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామంలో ప్రభుత్వ నిర్మాణాల పనులు చేపట్టారు. దీనికి సంబంధించిన బిల్లులు అవ్వకుండా ఉపాధ్యాయుడు కృష్ణ అడ్డుపడడంతో అతడిపై కక్ష పెంచుకుని హత్య చేశారని ఆమె వెల్లడించారు. టీడీపీలో క్రియాశీలకంగా ఉండే కృష్ణ 1988 నుంచి 1995 వరకు సర్పంచ్‌గా పనిచేశారు. అనంతరం 1998లో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం వచ్చింది. ఈయన ఎవరికి మద్దతు తెలిపితే వారే సర్పంచిగా గెలిచేవారు. 2021 నుంచి కృష్ణ వైసీపీకి మద్దతుదారుడిగా పనిచేస్తు వస్తున్నారు. అప్పటికే వైసీపీలో ఉన్న వెంకటనాయుడు కృష్ణ రాకతో తనకు రాజకీయ ఎదుగదలకు ఆటంకం ఏర్పడే అవకాశముందన్న కక్ష పెంచుకుని ఈ హత్యకు పాల్పడ్డాడని ఎస్పీ వెల్లడించారు.

# ఆగస్టు 14 కోర్టుకు రావాలంటూ అవినాష్ కు ఆదేశం

కడప, జూలై 15:వివేకా హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డికి సిబిఐ కోర్టు శుక్రవారం సమన్లు జారీ చేసింది. ఆగస్టు 14న కోర్టుకు హాజరు కావాలని వైకాపా ఎంపి అవినాష్ రెడ్డికి సమన్లు పంపింది. వివేకా హత్య కేసులో అనుబంధ ఛార్జిషీట్ ను సిబిఐ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి,ఉదయ్ కుమార్ రెడ్డిపై ఛార్జిషీట్ వేసింది. వివేకా హత్య కేసులో 8వ నిందితుడిగా సిబిఐ అవినాష్ రెడ్డిని చేర్చింది. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకు చేసిన కుట్రలో నిందితుల పాత్ర స్పష్టంగా ఉందని సీబీఐ దాఖలుచేసిన అభియోగ పత్రంలో పేర్కొన్నట్లు తెలిసింది. హత్యకు డబ్బు సమకూర్చిందెవరో తేలాల్సి ఉందన్న కేంద్ర దర్యాప్తు సంస్థ.. ఈ కేసులో సీబీఐ కోర్టుకు అనుబంధ అభియోగపత్రం సమర్పించింది. ఇందులో ం–6గా ఉదయ్‌కుమార్‌రెడ్డి, ం–7గా వై.ఎస్.భాస్కరరెడ్డి, ం–8గా వై.ఎస్.అవినాష్‌రెడ్డిలను పేర్కొంది. వివేకా వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన ఎం.వి.కృష్ణారెడ్డి, వివేకా ఇంట్లో వంటమనిషి లక్ష్మి కుమారుడు ఏదుల ప్రకాష్‌లను ఇదే కేసులో అనుమానితులుగా పేర్కొంది. ఆదేశాల మేరకు సీబీఐ అభియోగపత్రం దాఖలు చేసినా.. ఇంకా దర్యాప్తు కొనసాగించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. వివేకా చనిపోయే ముందు రాసిన లేఖలో నిగూఢ వేలిముద్రలనూ గుర్తించడంలో భాగంగా లేఖను కోర్టు నుంచి సీబీఐ తీసుకుని, దిల్లీ ఎఫ్?ఎస్?ఎల్?కు పంపింది. నిన్‌హైడ్రిన్ పరీక్ష ద్వారా వేలిముద్రలను గుర్తించాలని కోరింది. ఎం.వి.కృష్ణారెడ్డి, వంటమనిషి లక్ష్మి కుమారుడు ప్రకాష్‌లను అనుమానితులుగా పేర్కొంది. వీటన్నింటిపై స్పష్టత నిమిత్తం దర్యాప్తును మరికొంతకాలం కొనసాగించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి విజ్ఞప్తిని కోర్టులకు చేయలేదు. గడువు సుప్రీంకోర్టే నిర్ణయించినందున.. అదనపు గడువు కోసం కూడా ఆ కోర్టు దగ్గరే పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందని న్యాయవర్గాలు చెబుతున్నాయి. అవినాష్‌రెడ్డి, భాస్కరరెడ్డి, శివశంకర్‌రెడ్డి రాజకీయ విభేదాలతో కక్ష పెంచుకుని వివేకా హత్యకు కుట్ర పన్నడం ప్రారంభించారని సీబీఐ తెలిపింది. 2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందుల డివిజన్ మినహా మిగిలిన ప్రాంతాల్లో గెలవడం వైసీపీ శ్రేణులకు ఆశ్చర్యం కలిగించిందని పేర్కొంది. గెలుస్తానన్న ధీమాతో వివేకా తన డివిజన్‌ను వదిలి ఇతర డివిజన్లపై దృష్టి సారించారని.. పులివెందుల వ్యవహారాలను అవినాష్‌రెడ్డి, భాస్కరరెడ్డి, శివశంకర్‌రెడ్డి పర్యవేక్షిస్తూ వివేకా ఓటమికి కారకులయ్యారని తెలిపింది. వెన్నుపోటు గురించి తెలుసుకున్న వివేకా ఆగ్రహం వ్యక్తం చేసి, గంగిరెడ్డిని పలుమార్లు తిట్టారని పేర్కొంది. ఎంపీ టికెట్ దక్కకుండా వివేకా ప్రయత్నించారని అవినాష్ కక్ష పెంచుకున్నారని.. దీంతో నేరచరిత్ర ఉన్న శివశంకర్‌రెడ్డి ద్వారా హత్యకు కుట్రపన్నినట్లు ప్రాసంగిక సాక్ష్యాలు వెల్లడిస్తున్నాయని అభియోగపత్రంలో సీబీఐ తెలిపింది.

## కీర్తి ఇలా సైలెంట్ గా పేల్చేస్తే ఎలా?




కీర్తి సురేష్ ఫుల్ జోష్ లో ఉందా? కొత్త సినిమాల జోరు పెంచిందా? అంటే అవుననే తెలుస్తోంది. హీరోయిన్ గానే కాకుండా స్టార్ హీరోల చిత్రాల్లో కీలక పాత్రలకు సైతం సై అనడంతో బిజీ నటిగా మారిపోతుంది. వాస్తవానికి గతేడాది నుంచే అమ్మడి కెరీర్ స్పీడ్ అందుకున్నా సక్సెస్ లు మాత్రం పెద్దగా కనిపించలేదు. నెంబర్ పరంగా సినిమాలు కనిపిస్తున్నాయి తప్ప! సక్సెస్ ని భూతద్దం పెట్టి వెతకాల్సిన సన్నివేశమే. అయినా సరే కీర్తి వేగం మాత్రం తగ్గలేదు. 2023లోనూ అదే దూకుడు ప్రదర్శిస్తోంది. ప్రస్తుతం కీర్త చేతిలో తెలుగు..తమిళ్ లో కలిపి నాలుగైదు సినిమాలున్నాయి. కొన్ని స్టోరీల విని ఒకే చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమాని లాంచ్ చేసి సర్ ప్రైజ్ చేసింది. అవును డ్రీమ్ వారియర్ బ్యానర్లో తెలుగు..తమిళ భాషల్లో ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా నిన్న చెన్నైలో ప్రారంభమైంది. గణేష్ రాజ్ అనే కొత్త దర్శకుడు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఇదొక వినూత్నమైన యాక్షన్ థ్రిల్లర్. ట్విస్టులు..టర్నింగ్ లే సినిమాలు హైలైట్ అట. టెక్నికల్ గా సినిమాని ప్రధానంగా హైలైట్ చేస్తున్నట్లు యూనిట్ తెలిపింది. ఈ సినిమా ఛాన్స్ తో మహానటి ఇంపాక్ట్ నిర్మాతల్లో ఇంకా బలంగానే ఉందని తెలుస్తోంది. ఈ సక్సెస్ తర్వాత గ్లామర్ పాత్రలు వచ్చినప్పటికీ నటించలేదు. సెలక్టివ్ గా కొన్ని సినిమాలే చేసింది. ఈ నేపథ్యంలో 'గుడ్ లక్ సఖి' లాంటి లేడీ ఓరియేంటెడ్ సినిమా కూడా చేసింది. అలాగే తమిళ్ లో అమ్మడిని మెయిన్ లీడ్ లో పెట్టి ఓ రా అండ్ రస్టిక్ సినిమా కూడా చేసారు. కానీ ఇవేవి కీర్తిని విజయపథంలో నిలపలేదు. ఇదే క్రమంలో హీరోయిన్ అవకాశాలు తగ్గాయి. దీంతో అమ్మడు గ్లామర్ గా కనిపించడం మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలో మళ్లీ ఛాన్సులు పెరుగుతున్నాయి. తాజాగా కొత్త సినిమాని సైలెంట్ గా లాంచ్ చేయడంతో అభిమానులంతా షాక్ అవుతున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి ఇంతవరకూ కనీసం గాసిప్ కూడా తెరపైకి రాలేదు. నేరుగా సినిమా మొదలు పెట్టి షాకిచ్చింది.


## ఒక శకం ముగిసిందంటూ నిత్యామీనన్ ఎమోషన్





ఇటీవలే పవన్ కల్యాణ్ భీమ్లా నాయక్ లో గడుసు పిల్లగా నటించి మెప్పించింది నిత్యా మీనన్. కెరీర్ ఆద్యంతం ఎన్నో ప్రయోగాత్మక పాత్రల్లో నటించిన నిత్యా మీనన్ కి తన అమ్మమ్మ తాతయ్యలతో ఉన్న అనుబంధం ఎంతో గొప్పది. తాజా సమాచారం మేరకు నిత్యా ఇంట విషాదం నెలకొంది. తనకు ఎంతో ఇష్టమైన అమ్మమ్మను కోల్పోయానని నిత్యా స్వయంగా సోషల్ మీడియాల్లో వెల్లడించింది. ఈ సందర్భంగా నిత్యా భావోద్వేగ పోస్ట్ అభిమానులను కలచివేస్తోంది. నిత్యా ఇన్ స్టాలో అమ్మమ్మతో కలిసి ఉన్న ఫోటోని షేర్ చేస్తూ... ఒక శకం ముగిసింది. నిన్ను ఎప్పటికీ మిస్ అవుతూనే ఉంటాను. గుడ్ బై అమ్మమ్మ.. మైచెర్రీమ్యాన్ ను బాగా చూసుకుంటాను అంటూ ఉద్విగ్నతను కనబరిచింది. నిత్యా ఇంట విషాదం గురించి తెలుసుకున్న అభిమానులు తనకు సోషల్ మీడియాల్లో ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అలా మొదలైంది చిత్రంతో కెరీర్ ని ప్రారంభించిన నిత్యా ఇష్క్- గుండె జారి గల్లంతయ్యిందే- సన్నాఫ్ సత్యమూర్తి లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించింది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన భీమ్లా నాయక్ లో గడుసైన భార్యామణిగా నటించి మెప్పించింది. టాలీవుడ్ లో అప్పుడప్పుడు పరిమితంగా నటిస్తున్న నిత్యా ఇటీవల మాలీవుడ్ కోలీవుడ్ లో బిజీ అయింది. మరోవైపు వెబ్ సిరీస్ లలోను నటిస్తోంది.

## మరోసారి సలార్ పై బాంబు పేల్చిన జగపతి బాబు






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ రాధేశ్యామ్ డిజాస్టర్ అయ్యింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆదిపురుష్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో ఫ్యాన్స్ ఆశలన్నీ సలార్ పైనే పెట్టుకున్నారు. కాగా ఈ మూవీకి కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ విపరీతంగా ఆకట్టుకుం ది. ఈ మూవీ ఇటీవల షూటింగ్ అయి పోయినట్లు తెలుస్తోంది. కేజీఎఫ్ తో యశ్ కెరీర్ లోనే బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన ప్రశాంత్ నీల్ ప్రభాస్ ని ఎలా చూపిస్తాడా అని ఫ్యాన్స్ ఎంతో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ మూవీపై మరోసారి జగపతి బాబు బాంబు పేల్చాడు. గతంలో ఓసారి తాను సలార్ షూటింగ్ లో కేవలం ఐదు రోజులు మాత్రమే పాల్గొన్నాను అంటూ చెప్పడంతో ఫ్యాన్స్ కంగారుపడ్డారు. ఇలా అయితే ఈ మూవీ షూటింగ్ ఎప్పటికి అవ్వాలా అని భయపడిపోయారు. కానీ టీజర్ రిలీజ్ అవ్వడంతో మూవీ విడుదలకు రెడీ అవుతుండటంతో ఫ్యాన్స్ ఖుషీ అయ్యారు. కానీ తాజాగా ఆయన మరోసారి ఈ మూవీ పై కామెంట్ చేశాడు. ఈ మూవీలో మొదటి నుంచి జగపతిబాబు మొయిన్ విలన్ అని అందరూ అనుకున్నారు. కానీ తనకు ప్రభాస్ కాంబినేషన్ లో ఒక్క సీన్ కూడా లేదు అని చెప్పాడు. దీంతో అందరికీ అనుమానాలు మొదలయ్యాయి హీరో విలన్ ఒకే షాట్ లో కనిపించకపోవడం ఏంటి అనే చర్చ మొదలైంది. అయితే ఈ సలార్ మూవీ రెండు భాగాలుగా తీస్తున్నారనే విషయం తెలిసిందే. కాగా రెండో భాగంలో వీరిద్దరూ ఎదురుపడే సీన్స్ ఉండి ఉండొచ్చు. కేజీఎఫ్ లో కూడా మొయిన్ విలన్ హీరోతో రెండో భాగంలోనే తలపడతాడు. ఇది ప్రశాంత్ నీల్ మార్క్ డైరెక్షన్ అయ్యి ఉండొచ్చు. కానీ ఒక్కసారిగా జగపతి బాబు అలా చెప్పేసరికి మూవీ ఎలా వచ్చిందా అనే అనుమానాలు మాత్రం మొదలౌతున్నాయి. ఇక ఈ చిత్రంలో శృతి హాసన్ కథానాయికగా నటిస్తోంది. జగపతి బాబు తో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలు పోషిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. భువన్ గౌడ సినిమాటోగ్రాఫర్ గా పని చేస్తున్నారు.

## 'బేబీ': ఎమోషనల్ గా సాగే యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ !




ఆనంద్ దేవరకొండ నటించిన తాజా సినిమా బేబీ. వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించిన ఈ మూవీలో విరాజ్ అశ్విన్ కీలక పాత్ర చేశారు. ఎస్ కె ఎన్ నిర్మాతగా, సాయి రాజేష్ తెరకెక్కించిన ఈ బేబీ చిత్రం ఈ రోజు విడుదల అయింది. మరి ఏ మేరకు ఆకట్టుకుందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం !

కథ :

ఆనంద్ (ఆనంద్ దేవరకొండ) ఓ ఆటో డ్రైవర్. తన బస్తీలో తన ఎదురింట్లో ఉండే వైష్ణవి (వైష్ణవి చైతన్య) అనే అమ్మాయిని ప్రాణంగా ప్రేమిస్తాడు. మొదట వైష్ణవి, టెన్త్ నుంచే ఆనంద్ తో ప్రేమలో పడినా.. అనంతరం ఆనంద్, వైష్ణవిని ఆమె కంటే చాలా గొప్పగా ప్రేమిస్తాడు. ఆ తర్వాత వైష్ణవి ఇంజనీరింగ్ లో జాయిన్ అవుతుంది. కాలేజీలో ఆమెకు విరాజ్ (విరాజ్ అశ్విన్) పరిచయం అవుతాడు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల మధ్య ఆనంద్ ప్రేమ కథలో ఎలాంటి మలుపు చోటు చేసుకుంది ?, అలాగే వైష్ణవి జీవితం ఎలా సాగింది ?, మధ్యలోవిరాజ్ పాత్ర ఏమిటి ?, చివరకు ఆనంద్ ప్రేమలో గెలిచాడా ? లేదా ? అనేది మిగిలిన కథ.

ప్లస్ పాయింట్స్ :

ప్లస్ పాయింట్స్ గురించి మాట్లాడుకుంటే ముందుగా కథలోని వాస్తవిక అంశాలు, అలాగే ఎమోషనల్ గా సాగే లవ్ ట్రాక్, ఆనంద్ దేవరకొండ పాత్రలోని ఎమోషన్స్, వైష్ణవి చైతన్య పాత్రలోని బలహీనతలు.. ఇలా కథలోని ప్రధాన ఎలిమెంట్స్ సినిమా స్థాయిని పెంచాయి. పాఠశాల, కాలేజీల్లో ఈతరం ప్రేమ కథలు ఎలా ఉంటున్నాయి ?, చిన్న చిన్న పొరపాట్లు కారణంగా యువత తమ లైఫ్ ల్లో ఎలా బ్యాలెన్స్ తప్పి పోతున్నారనే కోణంలో సాగే సీక్వెన్సెన్ కూడా చాలా బాగున్నాయి.

దర్శకుడు సాయి రాజేష్ బలమైన ఎమోషనల్ సన్నివేశాలతో పాటు కొన్ని హార్డ్ హిట్టింగ్ ఎమోషనల్ క్యారెక్టర్లను కూడా ఆయన బలంగా రాసుకున్నారు. అలాగే ఆనంద్ దేవరకొండకి, వైష్ణవి చైతన్యకి మధ్య కెమిస్ట్రీ కూడా బాగా అలరిస్తుంది. హీరోగా ఆనంద్ దేవరకొండ నటన చాలా బాగుంది. గుండె బద్దలైన ప్రేమికుడిగా ఆనంద్ తన పాత్రలోకి ఒదిగిపోయాడు. మానసిక సంఘర్షణతో అనుక్షణం నరకం అనుభవిస్తూ ఉండే తన పాత్రకు ఆనంద్ పూర్తి న్యాయం చేశాడు.

హీరోయిన్ వైష్ణవి చైతన్య కొన్ని ఎమోషనల్ సీన్స్ లో ఆ పెయిన్ అర్ధమయ్యేలా కేవలం తన కళ్లల్లో ఆమె పలికించిన హావభావాలు మెచ్చుకోదగినవి. కీలక పాత్రలో నటించిన విరాజ్ అశ్విన్ తన నటనతో ఆకట్టుకోగా.. ఇక ఎప్పటిలాగే తండ్రి పాత్రలో కనిపించిన నాగబాబు కూడా బాగా నటించాడు. వైవా హర్ష, లిరిష, కుసుమ, సాత్విక్ ఆనంద్ మరియు మిగిలిన నటీనటులు కూడా తమ పాత్ర పరిధి మేరకు బాగా నటించారు.

మొత్తమ్మీద సాయి రాజేష్ రాసిన కథ మరియు పాత్రలు కూడా నేటి యువత జీవితాల్లోని సంఘటనలు మరియు పరిస్థితుల ఆధారంగా సాగుతూ ఆకట్టుకుంటాయి. ముఖ్యంగా కథను దర్శకుడు చాలా సున్నితంగా నడుపుతూ.. సినిమాలో ప్రేమతో పాటు ఆ ప్రేమలోని ఎమోషన్ని, పెయిన్ని కూడా హైలెట్ అయ్యే విధంగా కొన్ని ఏమోషనల్ సన్నివేశాలను చాలా బాగా మలిచాడు.

మైనస్ పాయింట్స్ :

దర్శకుడు సాయి రాజేష్.. పాత్రలను, నేపథ్యాన్ని అలాగే సినిమాలో కొన్ని ఎమోషన్స్ ను బాగా ఎలివేట్ చేసినా.. సినిమాలో కొన్ని సన్నివేశాలు బాగా స్లోగా సాగుతూ రెగ్యులర్ సీన్సే కదా అని ఫీల్ ని కలిగిస్తాయి. అలాగే హీరోయిన్ ట్రాక్ లోని కొన్ని సీన్స్ కూడా పూర్తి స్థాయిలో ఆకట్టుకోవు. అలాగే హీరో హీరోయిన్ల మధ్య ఫస్ట్ హాఫ్ లో వచ్చే కొన్ని లవ్ సీన్స్ కూడా ల్యాగ్ అనిపిస్తాయి. మొత్తంగా రెగ్యులర్ ప్లే, స్లో నేరేషన్ వంటి అంశాలు సినిమాకి కొంతవరకు మైనస్ అయ్యాయి.

సాంకేతిక విభాగం :


సినిమాలో సినిమాటోగ్రఫీ వర్క్ బాగుంది. ప్రేమ కథకు అనుగుణంగా విజువల్స్ ను చాలా అందంగా చూపించారు. సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ అందించిన పాటలు ఆకట్టుకున్నాయి. నేపథ్య సంగీతం కూడా బాగుంది. ముఖ్యంగా ఆనంద్ దేవరకొండ పై వచ్చే ఎమోషనల్ సన్నివేశాల్లో నేపథ్య సంగీతం చాలా బాగా ఆకట్టుకుంది. ఎడిటింగ్ విషయానికి వస్తే.. ల్యాగ్ సీన్స్ లెంగ్త్ ను తగ్గించి ఉంటే బాగుండేది. సినిమాలో నిర్మాత ఎస్.కె.ఎన్ పాటించిన ప్రొడక్షన్ వాల్యూస్ కూడా చాలా బాగున్నాయి. దర్శకుడు సాయి రాజేష్ రచయితగా దర్శకుడిగా ఆకట్టుకున్నారు.

తీర్పు:

బేబీ అంటూ వచ్చిన ఈ డీసెంట్ ఎమోషనల్ లవ్ డ్రామా బలమైన ఎమోషన్స్ అండ్ ఫీల్ గుడ్ సీన్స్ తో సాగుతూ బాగా ఆకట్టుకుంది. అలాగే ప్రేమలో నేటి యువత చేసే పొరపాట్లు తాలూకు పర్యవసానాలను కూడా చాలా బాగా ఎస్టాబ్లిష్ చేశారు. పైగా, గుడ్ కంటెంట్ తో పాటు డీసెంట్ టేకింగ్, మేకింగ్ కూడా ఈ సినిమా స్థాయిని పెంచాయి. ఐతే, స్క్రీన్ ప్లే లో స్లో నేరేషన్ సినిమాకి మైనస్ అయ్యింది. కానీ, ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య తమ నటనతో సినిమాని మరో లెవల్ కి తీసుకు వెళ్లారు. సాయి రాజేష్ రచన – దర్శకత్వం కూడా మెప్పించాయి. మొత్తమ్మీద ఈ చిత్రం చాలా బాగా మెప్పిస్తుంది.

## పవర్ఫుల్ గా రజినీ "జైలర్" హుకుం ప్రివ్యూ.!

కోలీవుడ్ తలైవర్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా తమన్నా హీరోయిన్ గా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న సాలిడ్ యాక్షన్ అండ్ భారీ మల్టీస్టారర్ చిత్రం "జైలర్". మరి భారీ అంచనాలతో ఉన్న సినిమా కోసం ఫ్యాన్స్ ఆసక్తి గా ఎదురు చూస్తుండగా మేకర్స్ కూడా ఒకో సాంగ్ ని అయితే రిలీజ్ చేస్తున్నారు. అలా రెండో సాంగ్ హుకుం ని అనౌన్స్ చేయగా లేటెస్ట్ గా అయితే దీనిపై పవర్ ఫుల్ ప్రివ్యూ ని రిలీజ్ చేయగా ఇది అదిరే లెవెల్లో ఉందని చెప్పాలి. రజినీ మార్క్ పవర్ఫుల్ డైలాగ్ డెలివరీ తో నెల్సన్ మార్క్ గన్స్ బ్యాక్గ్రౌండ్ మరి వాటిని రజినీ హ్యాండిల్ చేసిన విధానంతో అదిరింది అని చెప్పాలి. ఇక ఈ 17న వచ్చే ఫుల్ సాంగ్ అయితే గూజ్ బంప్స్ తెప్పించడం కూడా గ్యారెంటీ అని మేకర్స్ అంటున్నారు. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తున్నాడు అలాగే సన్ పిక్చర్స్ వారు నిర్మాణం వహిస్తున్న ఈ చిత్రం ఈ ఆగస్టు10 న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.